
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 11 విశాఖపట్నం, 10 అక్టోబరు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## "పేదలందరికీ ఇళ్ళు" నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా పేదలందరికీ ఇళ్లను నిర్మించి త్వరలో లబ్ధిదారులకు అందించనున్నందున, విశాఖపట్నం ఆనందపురం మండలం, గిడిజాల, తం గుడుబిల్లి గ్రామాలలో నిర్మితమవుతున్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జి.వి.యం.సి. కమిషనర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ అన్నారు. సోమవారం ఆయన, గిడిజాల 2, 3, తంగుడుబిల్లి వద్ద లే అవుట్ లలో నిర్మితమవుతున్న "పేదలందరికీ ఇళ్ళు" నిర్మాణాలను, హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు , జీవియంసి చీఫ్ ఇంజనీర్ పి. రవికృష్ణ రాజు, యు సి డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పాపు నాయుడు లతో కలసి పరిశీలించారు.

కమిషనర్, ముందుగా ఆ యా లేఔట్ల నందు సంబధిత నమూనాలను పరిశీలించిన అనంతరం ఇళ్ల నిర్మాణాల దశలను గమనించి,వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గిడిజాల -2 లేఔట్ నందు1289 ఇళ్ళ నిర్మాణాలు,

(మిగతా 2లో)

## 15 నుంచి విశాఖ శారదాపీఠంలో దసరా ఉత్సవాలు

### రోజుకో అవతారంలో రాజశ్యామల అమ్మవారి దర్శనం మహిళలచే నిత్యం కుంకుమార్చనలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 20వ తేదీన సామూహిక అక్షరాభ్యాసములు శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములు ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. విశాఖ శ్రీ శారదాపీఠంలో ఈమేరకు విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టారు. 24వ తేదీ విజయదశమి వేడుకలతో ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతి నిత్యం సాయంత్రం మహిళలచే కుంకుమార్చనలు నిర్వహిస్తారు. ఈ పూజల్లో పాల్గొనే వారికి రాజశ్యామల సన్నిధిలో పూజలందుకున్న రాజశ్యామల యంత్రాలను అందజేయనున్నట్లు ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి తెలిపారు. అలాగే 20వ తేదీన మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీ పూజ, సామూహిక అక్షరాభ్యాసములు నిర్వహించనున్నామని వివరించారు. అక్షరాభ్యాసాల్లో పాల్గొనే బాల బాలికలకు శారదామాత పాదాల చెంత పూజలందుకున్న పుస్తకాలు, పెన్నులను అందిస్తామని తెలిపారు. ఈ పూజల్లో పాల్గొనదలచిన భక్తులు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఇతర వివరముల కోసం 94403 93333 నెంబరును సంప్రదించాలని సూచించారు. శరన్నవరాత్రి మహోత్సవాల్లో ప్రతి రోజూ ఉదయం శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి నిజరూప దర్శనానికి విశేష అభిషేకం ఉంటుందని అన్నారు. పీఠాధిపతులు

(మిగతా 2లో)

## తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల




ఐదు రాష్ట్రాల ఎన్నికల నగారా మోగింది. తెలంగాణ, రాజస్తాన్, మధ్యప్రదేశ్, మిజోరం, ఛత్తీస్‌ఘడ్‌లలో అసెంబ్లీల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణకు వీలుగా కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు ప్రారంభించింది. ఇందులో భాగంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఢిల్లీలో సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఇందులో ఐదు రాష్ట్రాల ఎన్నికల తేదీల్ని ప్రకటించారు.

మిజోరంలో నవంబర్ 7వ తేదీ పోలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఛత్తీస్‌ఘడ్‌లో

(మిగతా 2లో)

## అక్టోబర్ 26 నుంచి బస్సుయాత్ర : సీఎం



అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏపీలో ఆయా పార్టీలు దూకుడు పెంచాయి. ఇక అధికార పార్టీ వైసీపీ వ్యూహాలు రచిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు పలు సూచనలు చేస్తున్నారు. సోమవారం విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, ప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షుల వరకు 8 వేల మందికిపైగా

(మిగతా 2లో)

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా



దిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో సీఐడీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ మంగళవారానికి వాయిదా పడింది. జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం దీనిపై విచారణ చేపట్టింది. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీష్‌సాల్వే, అభిషేక్ మను సింఘ్వీ, సిద్ధార్థ లూథ్రా సుదీర్ఘంగా వాదనలు వినిపించారు. 17ఏ లోని నిబంధనలను ఒక్కొ క్కటిగా బెంచ్ ముందు హరీశ్ సాల్వే పెట్టారు. దీంతో మీ క్లయింట్ కేసులో 17ఏ వర్తించే అవకాశాలు ఉన్నాయని జస్టిస్ అనిరుద్ధబోస్ పేర్కొన్నారు.

"బెంచ్ పరిశీలన వాస్తవమే. ఈ కేసులో అందరికీ బెయిల్ వచ్చింది. అసలు అరెస్ట్ అనేదే చట్టవిరుద్ధం" అని సాల్వే బదులు ఇచ్చారు. ఇదంతా చూస్తే 10 శాతం నిధులు ప్రభుత్వం ముందుగా ఇచ్చి 90 శాతం సీమెన్స్ తర్వాత పెట్టడం మూలానా వచ్చినట్లుందని జస్టిస్ త్రివేది అభిప్రాయ పడ్డారు. అయితే, మంగళవారం ఉదయం 10.30 గంటలకు తిరిగి వాదనలు వినిపిం చేందుకు అనుమతి ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గీ కోరారు. దీంతో రోహత్గీ అభ్యర్థనకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఇరువైపుల

(మిగతా 2లో)

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి బీజేపీని గెలిపించాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం ఉత్తరాంధ్రలో సాగు నీటి ప్రాజెక్టుల సాధనకు కృషి చేస్తానని బీజేపీ మీడియా ప్యానలిస్ట్ ఈర్ల శ్రీరామమూర్తి పేర్కొన్నారు. ఆయన లాసన్స్ బే కాలనీలో గల బీజేపీ కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు మీడియా ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతున్నాయి అన్నారు. తానునలబై ఏళ్లు రెవెన్యూ శాఖలో పని చేశాను అని గుర్తు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా వ్యవ హరిస్తున్నానన్నారు. వి ఆర్ ఓ, పంచాయతీ కార్యదర్శి సంఘాల అధ్యక్షునిగా పని చేశాను అన్నారు. హుందా రాజకీయాలకు బీజేపీ కట్టుబడి ఉందని అన్నారు ఉత్త రాంధ్రలో వ్యవసాయం రంగానికి ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వలేదు. అలాగే, 2009 లో మంజూరు అయిన సుజల స్రవంతి పురోగతి లేదు అన్నారు ఉత్తరాంధ్రలో పలు రిజ ర్వాయర్ ల ద్వారా నీరు అందించేలా రూ. 2704 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు అని గుర్తు చేశారు. పోలవరం పూర్తి చేస్తాను అని జగన్ పాదయాత్రలో హామీ ఇచ్చినా నెరవేరలేదు అని ఎద్దేవా చేశారు పోలవరం ప్రాజెక్టు కి 1942 లో ప్రతిపాదనలు జరగ్గా, 80 ఏళ్ళుగా పెండింగ్ లోనే వుందని ఇప్పటికీ 80 శాతం కూడా పూర్తి కాలేదు అని మండి పడ్డారు. రూ.17 వేల కోట్ల అంచనా తో మొదలు కాగా ప్రాజెక్టు డిజైన్లు మార్చి నిర్మాణ వ్యయం రూ.55 వేల కోట్లకు పెంచారన్నారు పోలవరం కేంద్ర ప్రాజెక్ట్ ను రాష్ట్రమే కడతాం అనడంలో మర్మం ఏమిటి అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర వెనుక బాటుతనంతో రాజకీయ పార్టీలు ఆడుకుంటున్నాయిని విచారం వ్యక్తం చేశారు ఉత్తరాంధ్ర అభి వృద్ధికి వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు కేంద్ర ప్రభుత్వం పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ స్టికర్లు వేసుకుంటున్నారు అని విమర్శించారు.

బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర

(మిగతా 2లో)

## పంచాయతీ అభివృద్ధికి కేంద్రం సూచికలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా గ్రామ పంచాయతీల్లో జరిగే అభివృద్ధిని అంచనా వేసేందుకు 23 రకాల అభివృద్ధి సూచికలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. ఆయా సూచికలకు అనుగుణంగా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రగతి నివేదికలను ఈ నెల 12వ తేదీలోగా నిర్ణీత ప్రొఫార్మాలో నివేదించాలని అధికారులను ఆదేశించారు. 2023 మార్చి, 31 నుంచి ఇప్పటి వరకు ఉన్న డేటాను పరిగణనలోకి తీసుకొని సంబంధిత ఖచ్చితమైన వివరాలను అందించాలన్నారు. తొమ్మిది రకాల అంశాల్లో ప్రగతి కనబరిచిన పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ అభివృద్ధి సూచికలకు అనుగుణంగా లోకలైజ్డ్ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. అభివృద్ధి సూచికల రూపకల్పన, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు సంబంధించిన

(మిగతా 2లో)

## అర్జీదారులకు ఎంఆర్ఓ ఆనంద్ కుమార్ హామీ



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం పలువురు అర్జీదారులు సీతమ్మధారలో ఉన్న ఎమ్మార్వో కార్యాలయంలో వివిధ సమస్యల నిమిత్తమై అర్జీలు, పలు వినతి పత్రాలు ఎంఆర్ఓ కార్యాలయంలో తాసిల్దార్ ఎం. ఆనంద్ కుమార్‌కి సమర్పించారు. ఆ వినతిపత్రాలను స్వీకరిస్తూ తగు న్యాయం జరిగేలా చూస్తానని ఆనంద్ కుమార్ అర్జీదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ త్రినాథరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇజ్రాయిల్, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సమాచారమ్ కార్యాలయాన్ని సందర్శించిన ఐఎఫ్‌డబ్ల్యుజె అధ్యక్షులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ సుప్రీమ్‌కోర్టు అడ్వకేటు శ్రీ పరమానంద్ పాండే సోమవారం విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయాన్ని సందర్శించి సంపాదకులను స్నేహపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రింట్ మీడియా నిర్వహణ బాగా కష్టతరమైపోతున్నదని, ప్రభుత్వాల నుండి, పారిశ్రామికవేత్తల నుండి, రాజకీయ నాయకుల నుండి కూడా చిన్న పత్రికలకు ఎటువంటి సహకారం లభించడం లేదని, అయినప్పటికీ విశాఖ సమాచారమ్ దినపత్రిక స్వంత ముద్రణా యంత్రాలపై ప్రచురించడం అభినందనీయమని అన్నారు. విశాఖ సమాచారమ్ హిందీ పత్రిక నిర్వాహక, సంపాదకులు రాఘవేంద్ర మిశ్రా ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. ఒక ప్రక్క సుప్రీం కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వర్తిస్తూనే పరమానంద్ పాండే ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘానికి జాతీయ అధ్యక్షులుగా సేవలందించడం ముదావహమని ప్రశంసించారు. విశాఖ సమాచారమ్ సంపాదకులు తటవర్తి శిరీషా శ్రీరామ్ అతిథులను స్వాగతించారు.

# మరింత సమర్థవంతంగా జగనన్న ఆరోగ్య సురక్ష



**విజయనగరం:** ప్రభుత్వం అందిస్తున్న వైద్యం పట్ల ప్రజల్లో సంపూర్ణ విశ్వాసం కల్పించాలని, ఓపి సంఖ్యను భారీగా పెంచాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను మరింత సమర్ధవంతగా నిర్వహించాలని ఆదేశించారు. సురక్ష శిబిరాల నిర్వహణ తరువాత, అవసరమైన వారికి తదుపరి వైద్యం అందేటట్లు అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. క్యాంపులను సమర్థవంతంగా నిర్వహించే బాధ్యత ఇంచార్జులదేనని స్పష్టం చేశారు. దీనికోసం అధికారుల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. క్యాంపులకు హాజరయ్యే సిబ్బందికి ముందుగానే క్యాంపు పట్లా, తమ విధుల పట్లా సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. క్యాంపులు, వచ్చిన రోగులు, నిర్వహించిన టెస్టులు, ఇచ్చిన మందుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.

సోమవారం కలెక్టరేట్ నుంచి వివిధ మండల అధికారులు, ప్రత్యేకాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రతీ ఇంటినీ తప్పనిసరిగా సర్వే చేయాలని, ప్రతీ ఒక్కరి ఆరోగ్య వివరాలను తెలుసుకొని, యాప్ లో నమోదు చెయ్యాలని కలెక్టర్ సూచించారు. క్యాంపుల్లో ఓపి సంఖ్య భారీగా పెరగాల్సిన అవసరం ఉందనీ, దీనికోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎస్ఓపి ప్రకారం క్యాంపులను నిర్వహించాలని ఆదేశించారు. క్యాంపులకు వచ్చే నిరక్షరాస్యులు, వృద్ధులకు సహాయంగా వారి కుటుంబ సభ్యులు ఎవరో ఒకరు వచ్చే విధంగా చూడాలన్నారు. దీనివల్ల తదుపరి నిర్వహించాల్సిన టెస్టులు, పై ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం, మందులు వాడే విధానాన్ని సిబ్బంది వారికి అర్థం అయ్యేలా చెప్పడం సులువు అవుతుందని చెప్పారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికీ బిపి, షుగర్, హెచ్బీ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. కంటి పరీక్షలకు ప్రత్యేక గది కేటాయించాలన్నారు. శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినవారికి, వారికి ఆపరేషన్ జరిగే వరకూ పర్యవేక్షించాలని సూచించారు.

పంచాయితీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్ నెస్ సెంటర్ భవనాల నిర్మాణంపై సమీక్షించారు. నవంబర్ 15 లోగా తుది దశలో ఉన్న భవనాలను పూర్తిచేసి ప్రారంభించాలని ఆదేశించారు. ప్రాధాన్యేతర పనులు, గడప గడపకు మన ప్రభుత్వం, గృహ నిర్మాణం తదితర కార్యక్రమాలపై సమీక్షించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ట్రైనీ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, పలువురు జిల్లా అధికారులు, మండలాలనుంచి తాసిల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## నూతన డివిజనల్ పి.ఆర్.ఓ.గా బాధ్యతలు స్వీకరించిన నారాయణరావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమాచార పౌర సంబంధాల శాఖ, విశాఖపట్నం కార్యాలయంలో నూతన డివిజనల్ పి.ఆర్.ఓ.గా డి. నారాయణరావు సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంత వరకు విజయనగరంలో ఏపీఆర్వోగా పని చేసి పదోన్నతిపై జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జునను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నారాయణరావును సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ వి. మణిరామ్ అభినందించారు. ఇతర అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

**పంచాంగం**

మంగళవారం 10-10-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
భాద్రపద మాసం

**తిథి :** బ. ఏకాదశి ప. 02.56
**నక్షత్రం :** ఆశ్లేష ఉ. 07.00
**వర్జ్యం :** రా. 08.18 ల 10.04

# "జగనన్న కు చెబుదాం"కు 106 వినతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** "జగనన్నకు చెబుదాం" కార్యక్రమములో 106 ఆర్జీలు స్వీకరించడమైనదని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయి కాంత్‌వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో "జగనన్నకు చెబుదాం(స్పందన)" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ "జగనన్న కు చెబుదాం"లో మొత్తం 106 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో ఒకటవ జోన్‌కు 1, రెండవ జోన్‌కు 18, మూడువ జోన్‌కు 19, నాల్గవ జోన్‌కు 6, ఐదవ జోన్‌కు 16, ఆరవ జోన్‌కు 19, ఏడవ జోన్‌కు 5, ఎనిమిదివ జోన్‌కు 7, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 15 ఫిర్యాదులు, మొత్తం 106 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన & అక్కౌంట్స్‌కు 3, రెవెన్యూకు 16, పబ్లిక్ హెల్త్‌కు 6, టౌన్ ప్లానింగ్‌కు 51, ఇంజినీరింగ్‌కు 22, డిడిహెచ్‌కు 4, యుసిడికు 4 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 3 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "జగనన్నకు చెబుదాం" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో, తరువాత వారం వచ్చే "జగనన్న కు చెబుదాం" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాస రావు, ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, సిసిపి సునీత, సిఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, డిసిపి నరేంద్ర రెడ్డి, కార్యదర్శి పి నల్లనయ్య, డిడి(హార్టికల్చర్) దామోదర రావు, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, పిఓ(యుసిడి) సూర్య కళ, పర్యవేక్షక ఇంజినీర్లు సత్యనారాయణ రాజు, వినయ్ కుమార్, కృష్ణారావు, రామ్మోహన్ రావు, శ్యాంసన్ రాజు, కెవిఎన్ రవి, డిఇఓ శ్రీనివాస రావు, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం. నగర పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జివిఎంసి కమిషనర్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అక్టోబర్ 16 తేదీన విశాఖ నగరంలో ఇన్ఫోసిస్ ఐటీ కంపెనీ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న సందర్భంగా ఆయా ఏర్పాట్లను పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ జివిఎంసి అధికారులను, ఆదేశించారు. సోమవారం ఆయన ఋషికొండ ఐటి సెజ్ ప్రాంతాలలో జీవీఎంసీ అధికారులు, ఇన్ఫోసిస్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా ఇన్ఫోసిస్ కార్యాలయంతో పాటు ఆయా పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఇన్ఫోసిస్ కార్యాలయంలో ముఖ్య మంత్రి ప్రారంభం చేసే ప్రాంగణం, స్టేజితో పాటు, హెలిప్యాడ్ తదితర ప్రాంతాలను పరిశీలించి ఇన్ఫోసిస్ ప్రతినిధులకు తగు సూచనలు చేశారు. అలాగే రుషికొండలోని ఇన్ఫోసిస్ పరిసర ప్రాంతాలలో పారిశుధ్యం విద్యుత్తు, రోడ్ల పరిశుభ్రత, రోడ్డు ప్యాచ్ వర్క్‌లు, గ్రీనరీ తదితర పనులు త్వరతగతిన చేపట్టాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమీషనర్ డాక్టర్ వై.శ్రీనివాస రావు, ప్రధాన ఇంజనీర్ రవి కృష్ణ రాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమీషనర్ కె.కనక మహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజు, ఎ.ఎమ్.ఓ.హెచ్. డాక్టర్ ఎస్.కిషోర్, కార్యనిర్వాహక ఇంజనీర్ శాంతి రాజు, డిఇ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధిపై సూచికలు ఏర్పాటు

**విజయనగరం:** గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధిని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం 23 రకాల సూచికలు ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి వెల్లడించారు. ప్రజా వినతుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా పంచాయతీల్లో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా సాధించిన ప్రగతిని ఇందులో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.

పశుసంవర్ధకశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ, పోలీస్, గ్రామీణ అభివృద్ధి శాఖ, రెవెన్యూ, విద్య శాఖ, స్వయం సహాయక సంఘాలు, వైద్య ఆరోగ్య శాఖ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని ఆన్ లైన్ లో పొందుపరచాలని సూచించారు

ముఖ్య ప్రణాళిక అధికారి పి. బాలాజీ అభివృద్ధి సూచికలను గురించి వివరించారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## "పేదలందరికీ ఇళ్ళు" నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయండి

గిడిజాల-3 లేఅవుట్ నందు 2098 ఇళ్ళ తంగుడుబల్లి లేఅవుట్ నందు 16,996 ఇళ్ళ నిర్మాణాలు చేపట్టినవి అన్నీ వివిధ దశలో ఉన్నాయని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు కమిషనర్ కు వివరించారు. గిడిజాల-2,3 లేఔట్ల నందు చేపట్టిన నిర్మాణాలు ఒక నెల కాల పరిమితిలో, తంగుడిబిల్లి లేఅవుట్ నందు చేపట్టిన నిర్మాణాలు డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ కార్యనిర్వాహక ఇంజనీర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 15 నుంచి విశాఖ శారదాపీఠంలో దసరా ఉత్సవాలు

స్వరూపానందేంద్ర స్వామి చేతులమీదుగా విశేష అభిషేకం జరుగుతుందని తెలిపారు. అలాగే సాయంత్రం శ్రీ శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరులకు వీరార్చన, అనంతరం సాంస్కృతిక ఆరాధన జరుగుతుందని వివరించారు. రాజశ్యామల అమ్మవారు నిత్యం విశేష అవతారాల్లో దర్శనమిస్తారు. తొలిరోజు బాలాత్రిపుర సుందరి, రెండో రోజు మహేశ్వరి, మూడో రోజు వైష్ణవి, నాలుగో రోజు అన్నపూర్ణ, ఐదవ రోజు లలితా త్రిపుర సుందరి, ఆరో రోజు సరస్వతి, ఏడో రోజు మహాలక్ష్మి, 8వ రోజు మహాకాళి, 9వ రోజు మహిషాసుర మర్ధిని, విజయదశమి పర్వదినాన విజయదుర్గా దేవి అవతారాల్లో దర్శనమిస్తారు. తమిళనాడుకు చెందిన అలంకార భట్టర్ల చేతులమీదుగా అమ్మవారి అలంకరణలు ఉ టాయని స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వివరించారు. విజయదశమి పర్వదినాన శమీ వృక్షం వద్ద ఆయుధ పూజ జరుగుతుందని తెలిపారు. శరన్నవరాత్రి మహోత్సవాల్లో అందరూ పాల్గొని రాజశ్యామల అమ్మవారి కృపా కటాక్షములను ...పొందాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల

రెండుదశల్లో నవంబర్ 7, 17 తేదీల్లో ఎన్నికలు ఉంటాయని ఈసీ ప్రకటించారు. మధ్యప్రదేశ్ లో నవంబర్ 7న ఒకే దశలో ఎన్నికలు ఉంటాయని తెలిపారు. ఛత్తీస్ ఘడ్లో నవంబర్ 23న ఎన్నికలు ఉంటాయన్నారు. తెలంగాణలో నవంబర్ 30 న ఎన్నికలు ఉంటాయన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు డిసెంబర్ 3న నిర్వహిస్తారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల పూర్తి ప్రక్రియ డిసెంబర్ 5కల్లా ముగుస్తుందన్నారు.

ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో తొలిసారి ఇంటి నుంచి ఓటు వేసే హక్కు కల్పిస్తున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. ఈ ఐదు రాష్ట్రాల్లో మొత్తం 679 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు. ఈ ఐదు రాష్ట్రాల్లో 16.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే ఐదు రాష్ట్రాల్లో కలిపి 1.77 లక్షల పోలింగ్ స్టేషన్లు అందుబాటులో ఉంచామన్నారు. గత 40 రోజులుగా ఐదు రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటించి రాజకీయ పార్టీలు, అధికారులతో చర్చించాక షెడ్యూల్ ఖరారు చేసినట్లు సీఈసీ పేర్కొన్నారు. ముఖ్యంగా ఓటర్ల జాబితాలు పారదర్శకంగా, కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు.

ఐదు రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదైనట్లు ఈసీ ప్రకటించింది. ఇందులో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారని తెలిపింది. ఇలా ఐదు రాష్ట్రాల్లో 5.6 లక్షల మంది కొత్త ఓటర్లు నమోదయ్యారని తెలిపింది. వీరితో కలిపి ఛత్తీస్ ఘడ్ లో 2.03 కోట్ల మంది ఓటర్లు, రాజస్తాన్ లో 5.25 కోట్ల మంది, మిజోరంలో 8.52 లక్షల మంది ఓటర్లు,తెలంగాణలో 3.71 కోట్ల మంది ఓటర్లు, మధ్యప్రదేశ్ లో 5.6 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఈసీ వెల్లడించింది. ఈ ఐదు రాష్ట్రాల్లో తక్షణం ఎన్నిక కోడ్ అమల్లోకి వచ్చినట్లు సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు.

## అక్టోబర్ 25 నుంచి బస్సుయాత్ర : సీఎం

ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో 175కి 175 స్థానాల్లో విజయమే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు కష్టపడాలని అన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి పథకాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, అలాగే వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ కార్యచరణను ముందుకు తీసుకెళ్లడంపై ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, మేనిఫెస్టోను ఇంత పక్కాగా అమలు చేసిన పార్టీ దేశంలోనే లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ఏకైక పార్టీ వైసీపీ మాత్రమేనని సీఎం అన్నారు. పేదల గురించి ఆలోచించిన పార్టీ వైసీపీ మాత్రమేనని, పేదలకు అండగా నిలిచామని అన్నారు. పేదలను ప్రభుత్వం ఆదుకుందని అన్నారు.

అలాగే మహిళా సాధికారతకు కృషి చేశామని, మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మేలు జరగాలని, నవంబర్ 10 వరకు జగనన్న ఆరోగ్య సురక్ష కొనసాగుతుందని పేర్కొన్నారు. ఏ కుటుంబం కూడా అనారోగ్యం బారిన పడకూడదని, పేదవాళ్లను కాపాడుకోవాలన్నదే ఆరోగ్య సురక్ష లక్ష్యమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షతో కోటీ 60 లక్షల ఇళ్లను కవర్ చేస్తున్నామని, 5 దశల్లో జగనన్న ఆరోగ్య సురక్షఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో 15వేల హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నామని, రోగి పూర్తిగా కోలుకునే వరకూ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే అక్టోబర్ 25 నుంచి డిసెంబర్ 31వరకు బస్సుయాత్ర చేపట్టనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు, సీనియర్ నేతల ఆధ్వర్యంలో ఈ బస్సు యాత్ర కొనసాగుతుందని అన్నారు. మూడు ప్రాంతాల్లో బస్సుయాత్ర నిర్వహిస్తామని, బస్సు యాత్ర బృందంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతలుంటారని, రోజు మూడు చొప్పున సమావేశాలు జరుగుతాయన్నారు.

పేదల ఆశీస్సులే వైసీపీకి భరోసా అని, గ్రామీణ ప్రజల ఆశీస్సులే వైసీపీకి శ్రీరామరక్ష అని వ్యాఖ్యానించారు. వై ఏపీ నీడ్స్ జగన్ పేరుతో ప్రజల మరింత దగ్గరగా వెళ్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలో చెప్పండని, నవంబర్ 1నుంచి వై ఏపీ నీడ్స్ జగన్ చేపట్టాలని సూచించారు. డిసెంబర్ 10వరకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి గడపకూ వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం వెళ్లాలని, ప్రజల ఆశీస్సులతో మళ్లీ మన ప్రభుత్వమే రావాలని అన్నారు. ప్రతి ఇంటికెళ్లి ప్రజల ఆశీస్సులు, దీవెనలు తీసుకోవాలని, ప్రతి ఇంటినీ కార్యకర్తలు టచ్ చేయాలని సీఎం వైఎస్ జగన్ సూచించారు.

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా

వాదనలు విన్న ధర్మాసనం విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

**వాదనలు జరిగాయి ఇలా**

చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై ఈ నెల 3నే ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు.. హైకోర్టు ముందు దాఖలు చేసిన పత్రాలను తమకు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను నేటికి వాయిదా వేసింది. దీంతో సోమవారం మళ్లీ వాదనలు కొనసాగాయి. 2018లోనే విచారణ ప్రారంభమైందంటూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముకుల్ రోహత్గీ చేసిన వాదనలను ఈ సందర్భంగా జస్టిస్ బేలా ఎం.త్రివేది ప్రస్తావించారు. అనంతరం హరీశ్ సాల్వే వాదిస్తూ రోహత్గీ వాదనే సహేతుకం కాదని ఎఫ్ఐఆర్‌కు దారితీసిన విచారణ అదికాదని చెప్పారు. గతంలో ఏదో విచారణ జరిగిందని.. దాన్ని మూసేశారని చెప్పారు. ఆ తర్వాత కొత్త విచారణ ప్రారంభించారని తెలిపారు. 'దానికి సంబంధించిన డాక్యుమెంట్లు ఎక్కడున్నాయి? హైకోర్టు వాటిని పరిశీలించిందా' అని జస్టిస్ బేలా ఎం.త్రివేది ప్రశ్నించగా అసలు సమస్యంతా అక్కడే ప్రారంభమైందని సాల్వే చెప్పారు.

**నేరుగా నగదు తీసుకుంటూ పట్టుబడితే తప్ప**

"మంచి, చెడు అనేది పక్కన పెడితే హైకోర్టు డేట్ ఆఫ్ అఫెన్స్‌ను పరిగణనలోకి తీసుకుంది. డేట్ ఆఫ్ ఎఫ్ఐఆర్ పరిగణనలోకి తీసుకోవాలని మా వాదన. గౌరవనీయమైన కోర్టు దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. 17ఏ అనేది డేట్ ఆఫ్ ఎఫ్ఐఆర్ వర్తిస్తుందా?లేదా? డేట్ ఆఫ్ అఫెన్స్ కింద వర్తిస్తుందా? అనేది కోర్టు ముందుంచా. నేరుగా నగదు తీసుకుంటూ పట్టుబడితే తప్ప మిగిలిన అన్నింటికి 17ఏ వర్తిస్తుంది. అవినీతి నిరోధక శాఖ చట్టం ప్రకారం కేసు పెడితే ఈ పాటికే మాకు ఉపశమనం లభించేది" అని సాల్వే వాదించారు.

**2018లో ఎఫ్ఐఆర్ లేదు- విచారణే లేదు.**

అయితే, విచారణ ఎప్పుడు ప్రారంభమైందని జస్టిస్ అనిరుద్ధబోస్ ప్రశ్నించగా ఆ ఫిర్యాదుతో పిటిషనర్‌కు సంబంధమే లేదని సాల్వే వెల్లడించారు. "డిజైన్ టెక్, స్కిల్ టెక్ మధ్య జీఎస్టీకి సంబంధించిన ఫిర్యాదు ఇది. డిజైన్ టెక్, సీమెన్స్ సొమ్ము తరలించారన్న ఆరోపణలకు సంబంధించింది" అని తెలిపారు. మరోవైపు, ఒప్పందం ఎవరితో జరిగిందని జస్టిస్ బేలా ఎం.త్రివేది ప్రశ్నించగా రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం జరిగిందని సాల్వే సమాధానమిచ్చారు. "అన్నీ పరిణామాలను పరిశీలిస్తే.. కేసు నమోదు, ఫిర్యాదు విచారణ అన్నీ కూడా 2021లోనే జరిగాయి. జూన్ 2018లో ఎఫ్ఐఆర్ లేదు.. విచారణే లేదు. 2021 సెప్టెంబర్ 7న ఫిర్యాదు ఆధారంగా ప్రాథమిక విచారణ ప్రారంభమైంది. 2018 జులైకు ముందు జరిగిన నేరాలకు 17ఏ వర్తించదని రాష్ట్ర ప్రభుత్వం వాదనగా ఉంది.

**కేబినెట్ నిర్ణయం వ్యక్తులకు వర్తింపచేయలేము!**

ఆరోపణలన్నీ 2015, 2016కు సంబంధించినవి కాబట్టి ఇప్పటి విచారణలో పరిగణనలోకి తీసుకోలేమని హైకోర్టు భావించింది. వీటన్నింటినీ మేము కోర్టు ముందు ఉంచుతున్నాం. ఫిర్యాదు, విచారణ అన్నీ 2021లో ఉన్నాయి. కాబట్టి 17ఏ వర్తిస్తుందని కోర్టుకు విన్నవిస్తున్నాం. కేసులో ఎప్పుడు ఏం జరిగింది? వివరాలేంటి? అనే దానిపై ఇప్పుడు మేము ప్రస్తావించట్లేదు. కేసులో ఉన్న వాస్తవాలపై రాష్ట్ర ప్రభుత్వం మసిపూసే ప్రయత్నం చేసింది. రిమాండ్ ఆర్డర్ స్పష్టంగా 2021లో జరిగిన ప్రాథమిక విచారణ ఆధారంగానే కేసు నమోదు చేసినట్లు ఉంది. 2015 - 16లో చంద్రబాబు నిధులు విడుదల చేసినట్లు చెబుతున్నారు. నిధుల విడుదల అనేది కేబినెట్ నిర్ణయం వ్యక్తులకు వర్తింపచేయలేము.

**17ఏ తీసుకొచ్చిన కారణం ఇదే**

"17ఏకు ఉన్న అన్వయాన్ని మాత్రమే బెంచ్ ముందు ఉంచదలుచుకున్నా. రాజకీయ ప్రతీకార చర్యలు లేకుండా ఉండడం కోసమే 17ఏ తీసుకొచ్చారు. గత ప్రభుత్వాలపై వేధింపులు లేకుండా ఉండేందుకే చట్టసవరణ జరిగి 17ఏ అమలులోకి వచ్చింది. 17ఏ అమలుపై కేంద్ర ప్రభుత్వం స్టాండర్ట్ ఆపరేషన్ ప్రొసీజర్‌ను రాష్ట్రాలకు జారీ చేసింది. పబ్లిక్ సర్వెంట్లపై ఆరోపణలు చేయాలంటే తప్పనిసరిగా అధీకృత అధికారి నుంచి సమ్మతి అవసరం. ఉద్యోగులనైనా, ప్రజాప్రతినిధులైనా ఎలాంటి పద్ధతి ఫాలో కావాలన్న దానిపై ఎస్‌వోసీలో పేర్కొన్నారు. ప్రతీకార చర్యలకు పాల్పడిన సందర్భాలు ఉన్నందునే చట్టానికి సవరణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 17ఏ ప్రకారం ప్రజాప్రతినిధులపై ఏ తరహా విచారణ చేయాలన్నా పోలీసులు అనుమతులు పొందాల్సిందే" అని హరీశ్ సాల్వే బలంగా వాదించారు.

అయితే, "17ఏ అన్నది అవినీతిని నిరోధించడంలో భాగంగా వచ్చింది. అవినీతిని నిరోధించడంలో నష్టం జరగకూడదన్న బాధ్యత కూడా ఉంది కదా" అని జస్టిస్ త్రివేది ప్రశ్నించారు. "మీరన్నది నిజమే.. కేసు నమోదు, విచారణ అధీకృత అధికారి నుంచి అనుమతి తీసుకున్నాక విచారణ చేయడంలో ఎవరికీ అభ్యంతరం లేదు. అవినీతి నిరోధక చట్టాన్ని దృఢతరం చేస్తూనే ప్రజాప్రతినిధులు స్వతంత్రంగా పనిచేసే అవకాశాన్ని 17ఏ కల్పించింది" అని సాల్వే వెల్లడించారు. దీంతో వాదనలు విన్న న్యాయస్థానం, ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యర్థనను దృష్టిలో ఉంచుకుని విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి బీజేపీని గెలిపించాలి

మాట్లాడుతూ 22 ఏ అధికార పార్టీ నేతలే ప్రయోజనం పొందుతున్నా రని విమర్శించారు వుడా లే అవుట్లు కూడా 22 ఏ జాబితా నుంచి తొల గించాలని డిమాండ్ చేశారు బీజేపీ విశాఖ జిల్లా ఇంఛార్జి పుట్ట రంగయ్య మాట్లాడుతూ శ్రీ రామమూర్తి రెవెన్యూ శాఖలో పలు పదవులు నిర్వహించారని గుర్తు చేశారు ఆయనకు పార్టీలో మీడియా ప్యానలిస్ట్ పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి దానేష్ కూడా పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి కేంద్రం సూచికలు

అంశాలను జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి కలెక్టర్ కు ఈ సందర్భంగా వివరించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, డీఆర్వో కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

మంగళవారం 10-10-2023


## మనసు నిండిన వేళ

పిల్లలు మంచిదారిలో నడవాలని, మంచివారిగా పేరు గడించాలని ప్రతి తల్లి, తండ్రి ఆశిస్తారు. అందుకే వారిలో మంచిని నింపేలా పురాణ గాథలు, దేశభక్తుల కథలు, నీతి శతకాలను బోధిస్తారు, వల్లె వేయిస్తారు. దుష్టులతో సహవాసం వద్దని, సజ్జనుల సాంగత్యం ముద్దని పాఠాలు చెబుతారు. మంచికి పూర్తి వ్యతిరేకం చెడు. చెడు భావనలు, చెడు ప్రవర్తన మితిమీరడంవల్ల మనిషి బుద్ధి మారి తాను, తనవారు నాశనమైన కథలు ఎన్నో ఉన్నాయి. చెడు మార్గంవైపు నడిచేవారిని ఎవ్వరూ అంగీకరించరు. ఎంత ఆనందం లభించినా అది తాత్కాలికమే.

దుష్టకేతు అనే రాజు ఎన్నో రాజ్యాలపై దాడి చేసి వాటిని హస్తగతం చేసుకొని రాక్షసానందం. పొందేవాడు. బాధిత ప్రజల ఆక్రందనలు అతడికి మధుర గీతాలుగా వినిపించేవి. అయినా అతడికి ఏ మాత్రం తృప్తి లేదు. ఏదో తెలియని బాధ. నిద్రాహారాలకు దూరమయ్యాడు. ఒకరోజు నారద మహర్షిని దర్శించి తన గోడు వెళ్ళబోసుకొన్నాడు. 'ఇంతవరకూ నీకు తెలిసింది దోచుకోవడమే. ఇవ్వడంలోనే తృప్తి, ఆనందం ఉన్నాయని తెలుసుకొని ఈ రోజు నుంచి బీదలకు ఆహారం అందించు. నిరాశ్రయులకు అవాసాలు ఏర్పరచు. పరోపకారబుద్ధిని పెంచుకో' అని నారదుడు ఉపదేశించాడు. ఆ సలహాలు పాటించి దుష్టకేతు ముందుగా అన్నార్తుల కడుపు నింపాడు. తృప్తితో, నిండు మనసుతో వారు రాజును దీవించారు. కలకాలం వర్థిల్లమని జేజేలు పలికారు. వారి కళ్లలో ప్రేమాభిమానాలు, ఆనందం స్పష్టంగా కనిపించాయి. తెలియని శాంతి ఏదో అతణ్ణి అవరించింది. నిలువెల్లా తృప్తి నిండింది. నాటి నుంచి ఉపకారబుద్ధిని పెంచుకున్నాడు. గెలిచిన రాజ్యాల్ని తిరిగి అప్పగించాడు. ప్రజల మన్ననలు అందుకున్నాడు. అతడి మనసులో చెప్పలేని ఆనందం కలిగింది.

మంచి మనసుతో ఏ పనిచేసినా అది ఇచ్చే తృప్తి మాటల్లో చెప్పలేనిది.

తృప్తికి మించిన సంతోషం లేదు.

సంతోషం లేని జీవితం వృథా.

ధనంవల్ల, ఆస్తిపాస్తుల వల్ల ఆనందం రాదు.

అన్నీ ఉన్నా అనుభవించలేని జీవితాలెన్నో.

మనసుకు శాంతి లేక కుంగిపోయేవారెందరో.

మనశ్శాంతిని ప్రసాదించమని అర్థించిన ఆనందుడికి గౌతమబుద్ధుడు ఇచ్చిన సందేశం- రోజుకో మంచిపని చెయ్యి - అది ఇచ్చే తృప్తి నిన్ను శాంతపరుస్తుంది అని. ఉన్నంతలో, చేతనైనంతలో సేవల వైపు అడుగులు పడాలి. అది ఆర్థికమే కానక్కరలేదు. శ్రమ, మాట, సలహా సంప్రతింపులు - ఏవైనా కావచ్చు.

పుట్టుకతో అందరూ మంచివారే. స్వార్థం, అహంభావం, సోమరితనం పెరిగిపోయి ఆకస్మికంగా ధనవంతుడై పోవాలనే దురాలోచన మనిషిని చెడ్డవాడిగా అపమార్గంలో నడిపిస్తుంది.

ఆ మార్గాన్ని ఆశ్రయించి దుష్టులుగా మారి లోక కంటకులవుతారు.

చెడు వల్ల నష్టాలు ఎక్కువ కాబట్టి ఎంత త్వరగా దాన్ని వదిలిపెడితే అంత మంచిది.

మంచికి హాని తలపెట్టిన ఏ దుష్టుడూ ఏ యుగంలోనూ నిలవలేదు.

భగవంతుడు ఎన్నో అవతారాల్లో ఎందరో దుష్టుల్ని దునుమాడాడు. చెడుపై చేసే యుద్ధంలో ఎప్పుడూ మంచిదే గెలుపు.

చెడు నశిస్తే లోకానికి క్షేమం, లాభం.

పండగల పరమార్థమిదే. జీవితం హాయిగా, ఆనందంగా గడవాలంటే మంచిపనులు చేపట్టాలి.

ఏ మార్గాన్నైనా ఎంచుకొని సేవలందించాలి.

సేవలందినవారి కళ్లలో కనిపించే తృప్తి మనసుకు హాయినిస్తుంది.

మనసు నిండుతుంది.

మనసునిండిన వేళ మనిషి జీవితం మకరందభరితం.

## వైసిపి ప్రజాప్రతినిధుల సభకు తరలి వెళ్ళిన నాయకులు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** విజయవాడలో సోమవారం జరిగిన ప్రతినిధుల సభ నేపథ్యంలో యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండల జెడ్పిటిసి దూళి నాగరాజు, మండల వైసీపీ కన్వీనర్ పిన్నమరాజు రాధా సుందర, సుబ్బరాజు(కిషోర్ బాబు), మండల మాజీ కన్వీనర్ గొట్టిముక్కల శ్రీనుబాబు, మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ, తదితర నేతలు తరలి వెళ్లారు.

## జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి, అక్కడ అందే వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు.

జిల్లా స్థాయి కార్యక్రమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో, డివిజన్, మండల స్థాయిలో నిర్వహించే జగనన్నకు చెబుదాంకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అన్ని స్థాయిల్లో జరిగే కార్యక్రమాలకు జిల్లా స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల నుంచి వచ్చే వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని, రీ-ఓపెన్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అర్జీకి పరిష్కారం చూపినప్పుడు తప్పకుండా సంబంధిత వ్యక్తి ఫోటో తీసుకోవాలని, ఈ-కేవైసీ కూడా పూర్తి చేయాలని గుర్తు చేశారు.

**ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రణాళికాయుతంగా నిర్వహించాలి**

ప్రజల ఆరోగ్య పరమైన సమస్యలను గుర్తించి క్షేత్ర స్థాయిలో వైద్య చికిత్సలు అందించేందుకు ఉద్దేశించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రణాళికాయుతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. వీటి ద్వారా కలిగే ప్రయోజనాలు సంపూర్ణంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి సురక్ష శిబిరాల నిర్వహణలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, మరింత మెరుగ్గా నిర్వహించేందుకు సూచనలు ఏమైనా ఉంటే చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సునిశిత పరిశీలన చేసి సంబంధిత నివేదికను అందజేయాలన్నారు.

**అధికారులు సచివాలయాలను సందర్శించాలి**

అధికారులు వారి పరిధిలో ఉండే సచివాలయాలను తరచూ సందర్శించాలని సచివాలయ ఉద్యోగులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలతో సఖ్యతగా మెలిగేలా, వినయంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సచివాలయ ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. సచివాలయాల్లో ఏమైనా సమస్యలున్నా, సాంకేతిక పరికరాలు కావాలన్నా తనకు నివేదించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 282 విజ్ఞప్తులు అందాయి.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, డీఆర్వో కె.మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జీవీఎంసీ, పోలీసు, ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 53 ఫిర్యాదులు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమానికి 53 ఫిర్యాదులు, సమస్యలను చట్ట పరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.

"స్పందన" ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్పీ. నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 53 ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.


ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, ఎస్పై వెంకన్న పాల్గొన్నారు.

## విజేతగా నిలిచిన అల్లూరి జట్టు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలంలో పద్మనాభరాజుపేట, బయ్యవరం ఉభయ గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఫ్లడ్ లైట్ల కాంతుల్లో మూడు రోజుల పాటు జరుగుతున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు శనివారం అర్ధరాత్రితో ముగిసాయి. చివరి రోజు హోరా హోరీగా సాగిన సిమీకే ఫైనల్, ఫైనల్ పోటీలు ఎంతో రసవత్తరంగా జరిగాయి. ఫైనల్లో అల్లూరి, గంగవరం జట్ల మధ్య జరిగిన పోటీలో అచ్చుతాపురం మండలం, అల్లూరి జట్టు గెలిపొంది, విజేతగా నిలిచినట్టు ఉత్సవ కమిటీ సభ్యులు మొగలపల్లి గణేష్, చంద్రగిరి నాని తెలిపారు. అలాగే గాజువాక మండలం, గంగవరం జట్టు ద్వితీయ, యలమంచిలి మున్సిపాలటీ పరిధి సోమలింగపాలెం జట్టు తృతీయ స్థానాల్లో నిలిచినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఫ్లడ్ లైట్ల కాంతుల్లో రసవత్తరంగా సాగిన సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలను స్థానికులతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు ఎంతో ఆసక్తిగా తిలకించారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో మొదట మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ రూ 15000, ద్వితీయ రూ 12000, త్రుతీయ రూ 10000 నగదు బహుమతులను ఆదివారం రాత్రి గ్రామంలో జరిగిన డాన్స్ బేబి డాన్స్ వేదికపై స్పాన్సర్ల చేతుల మీదగా అందజేసారు. ప్రథమ బహుమతి శ్రీను ప్రాజెక్ట్ కన్స్ట్రక్షన్ కంపెనీ చైర్మన్ చంద్రగిరి శ్రీను చేతుల మీదుగా అల్లూరి జట్టు సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొన్నాబత్తుల శివ, మొగ్గా గోవిందరావు, వూటకూటి శేఖర్, జెర్రిపోతుల వెంకట్, వూటకూటి బాబి, వూటకూటి రాజీవ్, మొల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ధాన్యం సేకరణకు పటిష్ట చర్యలు చేపట్టాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ధాన్యం సేకరణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ప్యాడీ ప్రొక్యూర్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం ఉత్పత్తి ఏ స్థాయిలో జరుగుతుందో అంచనా వేసి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇ-క్రాప్ బుకింగ్ మరియు ఇ-కెవైసి తప్పనిసరిగా చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ఆర్బీకేలకు అనుసంధానం చేసి ప్రక్రియ సజావుగా నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. క్లస్టర్ ఆర్బికేలలో టెక్నికల్ అసిస్టెంట్లు జిల్లాలో గన్ని బ్యాగులు ఏ మేరకు అవసరం అవుతాయో గుర్తించి, మిల్లర్ల వద్ద నుండి సేకరించి నిల్వ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల లో మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత వాహనాలకు జిపిఎస్‌కు అనుసంధానం చేయాలని డిటిసికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, కే అప్పలస్వామి, డిఆర్డిఏ పి.డి శోభారాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి జి. సూర్యప్రకాశరావు, డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లైస్ ఐ.రాజేశ్వరి, జిల్లా రవాణా అథారిటీ అధికారి ఎం.బుచ్చిరాజు, జిల్లా సహకార అధికారిని ప్రవీణ, డిప్యూటీ కమిషనర్ లీగల్ మెట్రాలజీ మనోహర్, అసిస్టెంట్ మేనేజర్ టెక్నికల్ ఎం.సృజన, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాభివృద్ధే కాంక్షగా పాలన అందించిన నాయకులు చంద్రబాబు



**యలమంచిలి, (విశాఖసమాచారమ్):** ప్రజాభివృద్ధే ప్రధాన ధ్యేయంగా 14 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్‌ని సుభిక్షంగా పరిపాలించిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అని టీడీపీ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి టీడీపీ కార్యాలయం వద్ద గత 29 రోజులుగా చేస్తున్న రిలే నిరాహారదీక్షలలతో పాటూ 5 రోజుల నుంచి జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయబాబు చేపట్టిన మౌన దీక్షలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావుతో కలిసి ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో స్కిల్ డెవలప్మెంట్ కింద యువతకు శిక్షణ ఇవ్వడంతో ఎంతోమంది ఉద్యోగాలు వచ్చాయన్నారు.

రాజకీయ కక్షతోనే 14 సంవత్సరాలు సుదీర్ఘంగా ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన వ్యక్తిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు గొర్లె నానాజీ, రాష్ట్ర అంగ న్వాడి సంఘం ఉపాధ్యక్షురాలు రాజాన నారాయ ణమ్మ, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆడారి ఆదిమూర్తి, కరణం రవి, బోద్దపు రమణ, రాంబిల్లి తెలుగు మహిళా అధ్యక్షురాలు దల్లమ్మ, దేవిజనసేన పట్టణ అధ్యక్షులు బోద్దపు శ్రీను, నాయకులు లాలం సోము నాయుడు, టీడీపీ నాయకులు గొర్లె బాబురావు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వెన్నెలపాలెంలో శ్రీ శ్రీ దుర్గాదేవి నవరాత్రుల పందిరి రాట



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వెన్నెలపాలెం హనుమాన్ కాలనీ లో జై హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో దుర్గా దేవి నవరాత్రులు రాట కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం 10వ సంవత్సరం కావడంతో మరింత ఘనంగా చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిలుగా మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి సతీమణి మాధవీ లత విచ్చేశారు అనంతరం పోస్టర్ లాంచ్ కుడా చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, కాలని వాసులు, భవానీలు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలు ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు




**పెందుర్తి, (విశాఖ సమాచారమ్):** గంటా కనకరావు మెమోరియల్ సంస్థ ఆధ్వర్యంలో తాండ్ర పాపారాయుడు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆహ్వానపు సౌత్ కరాటే ఛాంపియన్షిప్ 2023 పోటీలను డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. చిన్నారులు చేసిన కరాటే విన్యాసాలను మంత్రి ఆసక్తిగా తిలకించి అనంతరం ఎమ్మెల్యే కప్ ట్రోఫిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీకేఎస్, ఓ ఎం ఎం ఏ ఆర్గనైజేషన్ నరేష్, కార్యదర్శి ప్రవీణ్ పలువురు అసోసియషన్ సభ్యులు సత్యనారాయణ ఉన్నారు.

## స్పందనకు 467 దరఖాస్తులు, ఫిర్యాదులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజలనుండి వినతులు ఫిర్యాదులు స్వీకరించారు. సంక్షేమ కార్యక్రమాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో గుర్తించిన అనర్హులకు పథకం వారికి ఎందుకు వర్తించదు, లేక వారి అనర్హతలను గూర్చి వివరంగా తెలియజేయాలన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, డి ఆర్ ఓ బి.దయానిధి, డిఆర్ డి ఏ పి డి బి.లక్ష్మీపతి కూడా వినతులను స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి 467 దరఖాస్తులు ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఈ 5 తెల్లటి పదార్థాలు కిడ్నీకి విషం



కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం, వాటి పనితీరు దెబ్బతింటుంది మరియు శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోతాయి. రోజూ ఏ తెలుపు రంగు పదార్థాలు తింటే కిడ్నీలు పాడవుతాయో తెలుసుకోండి.

శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో కిడ్నీలు ఉన్నాయి. శరీరంలో రెండు కిడ్నీలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మూత్రపిండాలు రక్తాన్ని ఫిల్టర్ చేయడానికి, శరీరంలో పేరుకుపోయిన విష మరియు మురికి పదార్థాలను తొలగించడానికి, హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి, ఖనిజాలను సమతుల్యం చేయడానికి మరియు శరీరంలో ద్రవ సమతుల్యతను నిర్వహించడానికి పని చేస్తాయి.

శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో కిడ్నీలు ఉన్నాయి. శరీరంలో రెండు కిడ్నీలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మూత్రపిండాలు రక్తాన్ని ఫిల్టర్ చేయడానికి, శరీరంలో పేరుకుపోయిన విష మరియు మురికి పదార్థాలను తొలగించడానికి, హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి, ఖనిజాలను సమతుల్యం చేయడానికి మరియు శరీరంలో ద్రవ సమతుల్యతను నిర్వహించడానికి పని చేస్తాయి.

కిడ్నీ ఆరోగ్యంగా ఉంచుకోవడం ఎలా? మూత్రపిండాలు ఆరోగ్యంగా మరియు దృఢంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని ఆహార పదార్థాలు, ముఖ్యంగా తెలుపు రంగు వస్తువులు మూత్రపిండాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని మరియు రాళ్ళు ఏర్పడటానికి దారితీస్తుందని నమ్ముతారు. అంటే మీరు కిడ్నీలను కాపాడుకోవాలంటే, మీరు వాటిని అధికంగా తీసుకోవడం మానుకోవాలి.

**రొట్టె(బ్రెడ్)** మీరు మీ కిడ్నీలు దెబ్బతినకుండా కాపాడుకోవాలనుకుంటే, మీరు గోధుమ రొట్టెని నివారించాలి, అయితే, వైట్ బ్రెడ్‌కు బదులుగా హెూల్ వీట్ బ్రెడ్ ఆరోగ్యకరమైన ఎంపిక, కానీ మీరు కిడ్నీ రోగి అయితే , కాబట్టి మీరు రిఫైన్డ్ బ్రెడ్ తినాలి. నిజానికి, గోధుమ రొట్టెలో ఎక్కువ పీచు ఉంటుంది కాబట్టి కిడ్నీ ఆరోగ్యానికి అవసరమైన భాస్వరం మరియు పొటాషియం తక్కువగా ఉంటుంది.

**అరటిపండ్లు** : అరటిపండు ఆరోగ్యకరమైన పండు అనడంలో సందేహం లేదు, అయితే ఇందులో సోడియం తక్కువగా ఉన్నప్పుడు పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది మీ శరీరంలో పొటాషియం స్థాయిని పెంచుతుందని అర్థం. పొటాషియం అధిక మొత్తంలో మూత్ర పిండాలకు హానికరం అని గుర్తుంచుకోండి.

**పాల ఉత్పత్తి** : సహజంగానే పాల ఉత్పత్తులు వివిధ విటమిన్లు మరియు పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. వాటిలో ప్రోటీన్, ఫాస్పరస్ మరియు పొటాషియం కూడా పుష్కలంగా కనిపిస్తాయి. కిడ్నీ వ్యాధి ఉన్నవారిలో భాస్వరం అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం ఎముకల ఆరోగ్యానికి హానికరం అని గుర్తుంచుకోండి.

**ఉప్పు** : ఉప్పు సోడియం యొక్క అతిపెద్ద మూలం మరియు ఉప్పుతో కూడిన ఆహారాలు కూడా. వీటిని తీసుకోవడం వల్ల మీ కిడ్నీలకు హాని కలిగించే రక్తపోటు పెరుగుతుంది. మీ ఆహారంలో ఉప్పుకు బదులుగా ముడి సుగంధాలను ఎక్కువగా ఉపయోగించండి.

**చక్కెర** : షుగర్ తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్య లేకపోయినా శరీరంలో షుగర్ లెవెల్ పెరగడం వల్ల కిడ్నీలకు ప్రమాదకరం. రక్తంలో చక్కెర స్థాయి 180 mg/dl దాటిన తర్వాత, మూత్రపిండాలు చక్కెరను మూత్రంలోకి విడుదల చేయడం ప్రారంభిస్తాయి. రక్తంలో చక్కెర ఎక్కువగా ఉంటే, మూత్రంలో ఎక్కువ చక్కెర విడుదల అవుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తుల కిడ్నీలు త్వరగా పాడవడానికి ఇదే కారణం.

# వెజిటేబుల్ పొంగల్ ఇలా చేయండి



ప్రతి రోజు ఉదయం ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోండం చాలా ఇంపార్టెంట్. ఉదయాన్నే హెల్దీ బ్రేక్ ఫాస్ట్ తినడం వల్ల రోజంతా యాక్టీవ్ గా, ఉత్సాహంగా ఉండొచ్చు. అంతే కాకుండా మంచి శక్తి కూడా లభిస్తుంది. ఉదయాన్నే ఆరోగ్యకరమైన బ్రేక్ ఫాస్ట్ చేస్తే.. మనం కూడా ఆరోగ్యంగా ఉండొచ్చు. ఆరోగ్యకరమైన టిఫిన్స్ లో వెజిటేబుల్ పొంగల్ కూడా ఒకటి. వారంలో నార్మల్ పొంగల్ తింటే ఎంతో ఫిట్ గా, హెల్దీగా ఉండొచ్చు. ఈ పొంగల్‌కి వెజిటేబుల్స్ యాడ్ చేయడం వల్ల మరిన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇది చేసుకోవడం కూడా చాలా సింపుల్, కూరగాయలన్నీ కట్ చేసి కుక్కర్ లో ఉడికించుకోవచ్చు. దీంతో శరీరానికి మంచి పోషకాలు అందుతాయి. మరి ఈ వెజిటేబుల్ పొంగల్ తయారు చేయు విధానం కావాల్సిన పదార్థాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**వెజిటేబుల్ పొంగల్ కి కావాల్సిన పదార్థాలు:** బియ్యం, పెసర పప్పు, ఎర్ర కంది పప్పు, ఉల్లిపాయ, క్యారెట్, బీన్స్, బంగాళ దుంప, టమాటాలు, కొత్తిమీర, కరివేపాకు, మిరియాలు, మిరియాల పొడి, ఉప్పు, నెయ్యి లేదా నూనె, అల్లం తరుగు.

**తయారీ విధానం:** ముందుగా బియ్యాన్ని, పెసర పప్పు, ఎర్ర కంది పప్పును శుభ్రంగా కడిగి.. పక్కకు పెట్టుకోవాలి. తర్వాత ఒక కుక్కర్ లో శుభ్రంగా కడిగి తీసుకోవాలి. ఇందులో నెయ్యి లేదా నూనె వేసుకోవాలి. నెయ్యి అయితే రుచి బాగా వస్తుంది. నెయ్యి వేడెక్కాక ముందు అల్లం తరుగు, కరివేపాకు వేసుకుని వేయించుకోవాలి. అ నెక్ట్ కూరగాయల ముక్కలను అన్నీ వేసుకుని వేయించుకోవాలి. ఇవి కాసేపు వేగాక టమాటా ముక్కలు వేసుకుని మెత్తగా అయ్యేంత వరకు ఫ్రై చేసుకోవాలి. ఈ సమయంలో మిరియాల పొడి, ఉప్పు వేసి కలుపుకోవాలి. ఆ తర్వాత నాన బెట్టిన బియ్యం, పప్పులు మాత్రమే వేసుకుని కలుపుకోవాలి. ఇవి కాసేపు వేగాక తగినన్ని నీళ్లు, కొన్ని మిరియాలు వేసుకోవాలి.

ఆ తర్వాత నాలుగు విజిల్స్ వచ్చేంత వరకు ఉడికించి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ఆవిరి పోయేంత వరకూ పక్కకు పెట్టుకోవాలి. విజిల్ తీసాక నెయ్యి, కొత్తి మీర వేసుకోవాలి. అంతే ఎంతో టేస్టీ అండ్ హెల్దీ వెజిటేబుల్ పొంగల్ సిద్ధం. ఈ పొంగల్ ని చట్నీ లేదా సాంబార్ తో తిన్నా లేదా ఉత్తిదే తిన్నా చాలా బావుంటుంది. మరింకెందుకు లేట్ మీరు కూడా ఒకసారి ట్రై చేయండి. ఈజీగా చేసుకోవచ్చు. ఇందులో పప్పులు, వెజిటేబుల్స్ కూడా ఉంటాయి కాబట్టి ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ పొంగల్ లో పైన చెప్పినవే కాకుండా మీకు నచ్చిన వెజిటేబుల్స్ కూడా యాడ్ చేసుకోవచ్చు.

# హై బ్లడ్ ప్రెషర్ ఉన్నవారు తినకూడని ఆహార పదార్థాలు




హై బ్లడ్ ప్రెషర్ సమస్యతో బాధపడే వారు తినే ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఎందుకంటే వారు ఏ ఆహారం తీసుకున్న దాని ప్రభావం రక్తపోటుపై పడుతుంది. హైపర్ టెన్షన్ సమస్యతో బాధ పడే వారు బీపీని నియంత్రణలో ఉంచుకోవడం ఎంతో అవసరం. నిరంతరం హై బ్లడ్ ప్రెషర్ సమస్య ఉన్నవారు హార్ట్ స్ట్రోక్ మరియు గుండె పోటు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. అధిక రక్తపోటుని పెంచే కొన్ని ఆహారాలు పదార్థాలు ఉన్నాయి.. వీటిని తినటం వలన రక్తపోటు పెరుగుతుంది. కావున వీటికి దూరంగా ఉండటం చాలా మంచిది.

**చక్కెర:** పంచదారతో చేసే పదార్థాలను తినడం వల్ల బ్లడ్ షుగర్ తో పాటు రక్తపోటు కూడా పెరుగుతుంది. ఎందుకంటే చక్కెరని పదార్థాలను తినడం వలన బరువు పెరుగుతారు. బరువు కనుక పెరిగితే దీంతో పాటు అనేక వ్యాధులకు గురయ్యే ప్రమాదం కూడా పెరుగుతుంది. కావున అధిక రక్తపోటు సమస్య కలవారు చక్కెరను నియమిత పరిమాణంలో తినడం మంచిది.

**ఉప్పు:** అధిక రక్తపోటు మరియు గుండె జబ్బులు గురవటానికి కారణం ఎక్కువగా ఉప్పు తీసుకోవటం. హై బ్లడ్ ప్రెషర్ ఉన్నవారిని ఉప్పు తక్కువగా తినమని వైద్యులు సలహా ఇస్తుంటారు. అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారు ఉప్పుని ఎక్కువగా తినడం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. కావున హై బీపీ కలవారు ఇంట్లో ఉప్పు తక్కువగా వేసి చేసిన ఆహారాన్ని తినడం మంచిది. పిజ్జా,బర్గర్ మొదలైన ఆహారాలకి దూరంగా ఉండడం చాలా మంచిది.

**మాంసం:** ప్రాసెస్ చేసిన మాంసాన్ని తినడం వల్ల కూడా రక్తపోటు పెరుగుతుంది. కావున, దీనికి పూర్తిగా దూరంగా ఉండడం మంచిది. అంతేకాకుండా శాండ్‌విచ్‌లు,పచ్చళ్ళు మరియు మాంసం వంటి ఉప్పు ఎక్కువగా ఉండే వాటిని హై బ్లడ్ ప్రెషర్ ఉన్నవారు ఆహారంలో చేర్చకూడదు. ఈ విధంగా చేయడం వల్ల రక్తపోటుని నియంత్రించవచ్చు.

# బియ్యం రవ్వను ఇంట్లోనే ఈజీగా చేసుకోవచ్చు!



భారతీయులు తినే అల్పాహారంలో ఇడ్లీలు అనేవి కామన్. ఈజీగా, ఫాస్ట్ గా టిఫిన్ అవ్వాలంటే అందరూ ఇడ్లీనే చేస్తారు. ఇడ్లీని తయారు చేసుకోవడానికి ముఖ్యమైన పదార్థాలు రెండు ఒకటి మినపప్పు, రెండోది ఇడ్లీ రవ్వ. చాలా మంది ఇడ్లీ రవ్వను బయట నుంచి కొని తీసుకొస్తారు. ఇప్పుడు దీని రేటు కూడా పెరిగిపోయింది. అలా కాకుండా మనం ఇంట్లోనే ఇడ్లీ రవ్వను కూడా తయారు చేసుకోవచ్చన్న విషయం చాలా మందికి తెలీదు. ఈ రవ్వతో కూడా ఇడ్లీలు సాఫ్ట్ గా, టేస్టీగా వస్తాయి. దీంతో డబ్బు కూడా ఆదా అవుతుంది. మరి ఇడ్లీ రవ్వను ఇంట్లోనే ఎలా రెడీ చేసుకోవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఇడ్లీ రవ్వ తయారు చేయు విధానం:** ముందు బియ్యాన్ని ఓ అరకిలో తీసుకుని శుభ్రంగా కడగాలి. ఆ తర్వాత బియ్యం మునిగేంత వరకూ నీళ్లు పోసి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు గిన్నెలో నీటిని తీసుకుని హీట్ చేసుకోవాలి. నీళ్లు మరిగిన తర్వాత బియ్యం వేసి ఒకసారి కలపాలి. ఆ తర్వాత బియ్యాన్ని ఒక నిమిషం పాటు అలానే ఉంచి.. స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. నెక్ట్స్ బియ్యాన్ని వడకట్టి.. నీళ్లు పోసి పక్కకు పెట్టుకోవాలి. ఓ రెండు రోజుల పాటు దీన్ని ఎండలో ఆరబెడుతూ ఉండాలి. ఇలా తయారు చేసుకున్న బియ్యాన్ని తక్కువ మోతాదులో వేసి రవ్వలాగా మిక్సీ పట్టుకోవాలి. ఇప్పుడు ఈ రవ్వను జల్లించుకోవాలి.

జల్లించడం వల్ల రవ్వ, పిండి వేరుగా అవుతాయి. ఇలా వచ్చిన రవ్వను డబ్బాలో వేసుకుని స్టోర్ చేసుకోవడమే. ఇలా స్టోర్ చేసుకున్న రవ్వలో.. రెండు, మూడు లవంగాలను ఉంచితే పురుగు పట్టకుండా ఉంటుంది. అంతే ఎంతో సింపుల్ గా బియ్యం రవ్వను.. ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. ఇక మిగిలిన బియ్యం పిండితో పిండి వంటలు చేసుకోవచ్చు. ఎక్కువ మొత్తంలో చేసుకోవాలంటే మాత్రం పిండి గిర్నీకి ఇవ్వొచ్చు. ఇలా ఒక్కసారి ట్రై చేస్తే.. మీకే తేడా తెలుస్తుంది. పైగా ఇంట్లోనే చేస్తాం కాబట్టి శుభ్రంగా ఉంటుంది. ఇంకెందుకు లేట్ ఒక్క సారి మీరు కూడా ట్రై చేయండి.

# కాఫీ ఫేస్ స్క్రబ్ ఎప్పుడైనా ట్రై చేశారా?



కప్పు కాఫీ తాగందే చాలా మందికి రోజు ప్రారంభం అవ్వదు. ఉదయానే ఓ కప్పు ఘుమ ఘుమలాడే కాఫీ తాగితే రోజంతా ఎంతో ఉల్లాసంగా అనిపిస్తుంది. ఆఫీసులో పని ఒత్తిడి కారణంగా అలసిపోయినట్లు అనిపిస్తే.. కాఫీ చుక్కలు గొంతును తడిపితే అలసట మొత్తం పరారవుతుంది. తక్షణం రిఫ్రెష్‌గా ఉంచుతుంది. అయితే కాఫీ చర్మంపై కూడా ఇదే విధమైన తాజా అనుభూతిని కలిగిస్తుందని సౌందర్య నిపుణులు అంటున్నారు. కాఫీలో కెఫీన్ సమ్మేళనం ఉంటుంది. కాఫీలోని కెఫిన్, యాంటీ ఆక్సిడెంట్లు డల్ స్కిన్‌కి తాజాదనాన్ని తీసుకురావడంలో ఉపయోగ పడతాయి.

**ఎక్స్‌ఫోలియేటర్** : కాఫీ పౌడర్ చర్మంపై సహజమైన ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. కాఫీ పౌడర్‌లో కొబ్బరి నూనె లేదా పెరుగు కలిపి ముఖంతోపాటు ఇతర శరీర భాగాలను స్క్రబ్ చేయవచ్చు. అలాగే కాఫీ పొడిలో ఆలివ్ ఆయిల్ కూడా కలిపి స్క్రబ్ తయారు చేసుకోవచ్చు. ఇది మృతకణాలను తొలగించి చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చుతుంది. అయితే చర్మం దీనిని మరీ గట్టిగా రుద్దకూడదు.

**హెయిర్ మాస్క్** : కాఫీ చర్మంతోపాటు జుట్టు స్థితిస్థాపకతను పెంచడంలోనూ సహాయపడుతుంది. ఒక కప్పు బ్లాక్ కాఫీ వేడి చేసి చల్లబరచుకోవాలి. షాంపూతో తలస్నానం చేసిన తర్వాత ఈ బ్లాక్ కాఫీని జుట్టు మీద పోసుకోవాలి. ఇలా చేయడం వల్ల కాఫీలోని పోషకాలు జుట్టును ఆరోగ్యం ఉండేలా చేస్తుంది. ఇది పొడి జుట్టు సమస్యను కూడా తొలగిస్తుంది.

**ఐ మాస్క్** : కళ్ల కింద వాపును తగ్గించడంలో కాఫీ సహాయపడుతుంది. కాస్త కాఫీ పౌడర్‌లో పెరుగు లేదా తేనె మిక్స్ చేసి కళ్ల కింద అప్లై చేయాలి. 10-15 నిమిషాలు అలాగే ఉంచి, ఆ తర్వాత సాధారణ నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.

**లిప్ స్క్రబ్** : కాఫీ పెదాల సంరక్షణకు కూడ ఉపయోగించవచ్చు. కాఫీతో ఎక్స్‌ఫోలియేట్ చేయడం వల్ల పెదవులు మృదువుగా మారుతాయి. అలాగే పెదవులకు గులాబీ రంగు సంతరించుకుని, శాశ్వతంగా అలాగే ఉంటుంది. తేనె లేదా కొబ్బరి నూనెతో కాఫీ మిక్స్ చేసి పెదవులపై తేలికగా రుద్దుకోవాలి. ఈ స్క్రబ్ మీ పెదాలను మృదువుగా చేసి, పెదవులపై మృత కణాలను తొలగిస్తుంది.

**ఫేస్ మాస్క్** : పార్లర్‌కి వెళ్లడం ద్వారా కాకుండా ఇంట్లోనే కాఫీ ద్వారా సహజంగా ముఖానికి కాంతిని తీసుకురావచ్చు. కాఫీ పొడిలో పుల్లటి పెరుగు, నిమ్మరసం మిక్స్ చేసి చర్మానికి అప్లై చేయాలి. ఈ యాంటీ ఆక్సిడెంట్ రిచ్ ఫేస్ ప్యాక్ చర్మాన్ని డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. అలాగే పుల్లని పెరుగు చర్మాన్ని తేమగా మారుస్తుంది.

**ఫుట్ స్క్రబ్** : కాఫీ పౌడర్‌లో ఎప్సమ్ సాల్ట్, ఆలివ్ ఆయిల్ కలుపుకుని ఫుట్ స్క్రబ్ తయారు చేసుకోవచ్చు. ఈ స్క్రబ్‌ని పాదాలకు రుద్దడం వల్ల పాదాలపై ఉన్న మరకలన్నీ తొలగిపోతాయి.

# తొక్కలను ఏం చేస్తున్నారు?

మనం రోజు తిని పారేసే పండ్ల తొక్కలతో కూడా అందానికి మెరుగులద్దవచ్చు. బ్యూటీ పార్లర్‌కి వెళ్లకుండానే, రూపాయి కూడా ఖర్చు చేయకుండానే మెరిచే చర్మాన్ని సొంతం చేసుకోవచ్చు. చర్మకాంతి పెరగాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే పండ్లను ప్రతిరోజూ తినాలి. నిమ్మకాయలు, బాదంపప్పులు మొదలైన పండ్లను తినడం వల్ల చర్మ సౌందర్యాన్ని లోపలి నుంచి పెంచుతాయి.

అయితే ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు పండ్లలోనేకాకుండా పండ్ల తొక్కల్లో కూడా ఉంటాయి. నారింజలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. దీనిలో సహజ నూనెలు ఉంటాయి. ఆరెంజ్ తొక్క మొటిమలను, మచ్చలను తొలగించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. కొల్లాజెన్ ఏర్పడటానికి కూడా సహాయపడుతుంది. నారింజ తొక్కను ఎండబెట్టి మెత్తని పొడిలా చేసుకుని పెరుగుతో కలిపి ముఖానికి ఫేస్ ప్యాక్‌లా వాడుకోవచ్చు.

ఆ సీజన్‌లో నిమ్మకాయలు అధికంగా దొరుకుతాయి. నిమ్మలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మానికి సహజమైన మెరుపును తెస్తుంది. అదనపు నూనెను గ్రహించడంలో నిమ్మ సహాయపడుతుంది. నిమ్మ తొక్కలను ఎండబెట్టి పొడి చేసి తేనెతో కలిపి చర్మానికి రాసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. అరటి తొక్కలో విటమిన్ ఎ, బి, సి అధికంగా ఉంటాయి. ఇవి చర్మం సహజ స్థితిస్థాపకతను పెంచడంలో సహాయపడతాయి. అరటిపండు తొక్కను చర్మంపై రుద్దడం వల్ల చర్మానికి తేమ అందడంతో పాటు మచ్చలు తొలగిపోతాయి. అరటిపండు తొక్కను ముఖానికి నేరుగా రుద్దవచ్చు

పండిన బొప్పాయిని ముఖానికి అప్లై చేయడం వల్ల చర్మంపై మొటిమలు దూరం అవుతాయి. బొప్పాయి తొక్కలో విటమిన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. బొప్పాయి తొక్కను నేరుగా ముఖంపై 5-10 నిమిషాల పాటు రుద్దండి. ఇది చర్మంపై మృతకణాలను తొలగించి, చర్మ రంధ్రాలు తెరచుకునేలా చేస్తుంది.



కివీ పండు తొక్కలను మిక్సీలో వేసి మెత్తని పేస్టులా తయారు చేసుకోవాలి. అందులో పెరుగు మిక్స్ చేసి చర్మానికి అప్లై చేసుకోవాలి. 15 నిమిషాల పాటు అలాగే ఉంచి కడిగేస్తే మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది.

# సరిపడ నీరు తాగకపోతే సమస్యలు తలెత్తుతాయి



మనిషి ఆరోగ్యంగా ఉండడంలో ఆహారానిది ఎంత ముఖ్య పాత్రో నీటిది కూడా అంతే ప్రాధాన్యత ఉంటుందని తెలిసిందే. ప్రతిరోజూ శరీరానికి సరిపడ నీరు అందకపోతే ఎన్నో నష్టాలు ఉంటాయి. కాలంతో, దాహంతో సంబంధం లేకుండా నీటిని తాగాలని నిపుణులు సూచిస్తుంటారు. అయితే చాలా మంది దాహం వేస్తే మాత్రమే నీటిని తాగుతుంటారు. శరీరానికి సరిపడ నీరు అందకపోతే డీహైడ్రేషన్ బారిన పడతారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

శరీరం డీహైడ్రేషన్ బారిన పడితే ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు తప్పవని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి తగినంత నీరు లభించకపోతే శరీరంలో కీలక అవయవాలైన కాలేయం, కండరాలు, కీళ్లు వంటి వాటిపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇవన్నీ మనకు తెలిసిందే. అయితే సరిపడ నీరు తాగకపోతే శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోయే ప్రమాదం కూడా ఉంటుందని మీకు తెలుసా.? అవును నిపుణులు ఇదే విషయాన్ని చెబుతున్నారు. డీహైడ్రేషన్ కారణంగా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ నీటికి కొలెస్ట్రాల్ సంబంధం ఏంటో ఇప్పుడు చూద్దాం

శరీరంలో నీటి శాతం తగ్గితే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ల మోతాదులు పెరుగుతాయి. నీటి శాతం తగ్గిపోతే కాలేయం రక్తంలోకి ఎక్కువగా కొలెస్ట్రాల్ ని విడుదల చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా రక్తంలో ఉండే కొలెస్ట్రాల్‌ను తొలగించే ప్రక్రియ సైతం నెమ్మదిస్తుందని వైద్యులు చెబుతున్నారు. దీంతో రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ స్థాయిలో అనూహ్యంగా పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు. రక్త నాళాల్లో చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

కాబట్టి గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉండాలంటే నీరు తాగాల్సిందేనని చెబుతున్నారు. నీరు ఎక్కువగా తాగితే, కొలెస్ట్రాల్ తక్కువగా రక్తంలోకి విడుదలవుతుందని చెబుతున్నారు. కాబట్టి నీరు తాగితే గుడెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి దాహం వేసినా వేయకపోయినా క్రమం తప్పకుండా నీటిని తాగుతూ ఉండాలని సూచిస్తున్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి కచ్చితంగా నీళ్లు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.

రోజులో కనీసం 8 గ్లాసుల నీరు తాగాలని వైద్యులు చెబుతున్నారు. నిత్యం సరిపడ నీరు తాగితే 80 శాతం వరకు రోగాలు రాకుండా చూసుకోవచ్చని సూచిస్తున్నారు. ఇక మెదడు పనితీరు సరిగ్గా ఉండాలన్నా నీరు తాగాలని చెబుతున్నారు. శరీరానికి సరిపడా నీరు అందకపోతే ఏకాగ్రత కుదరదు, మతిమరుపు వేధిస్తుందని చెబుతున్నారు. డిప్రెషన్ వంటి మానసిక సమస్యలకు కూడా నీరు తీసుకోకపోవడం కారణమని చెబుతున్నారు.

# కుర్చీలతో కొట్టుకున్నారు



సాధారణంగా ఐఐటీలో చదువుకుంటున్న స్టూడెంట్స్ అంటే చూసే సామాన్య ప్రజానికానికి ఒకరకమైన అభిప్రాయం ఉంటుందనేది తెలిసిన విషయమే. అక్కడ చదువు కుంటున్నాడంటే హైలీ టాలెంటెడ్ అయి ఉంటాడు, ఐఐటీలో సీటు రావడం అంటే అంత ఈజీ కాదని చెప్పుకుంటుంటారు. ఇదే సమయంలో అలాంటి చోట్ల చదువుకుంటున్నారంటే వారు చాలా సౌమ్యంగా ఉంటారు.. వారికి బయట ప్రపంచంతో సంబంధం ఉండదని భావిస్తుంటుంటారు.

అయితే అనుకున్నామని నిజం కాదు అన్నీ.. అనుకోలేదని అబద్దం కావు కొన్ని అన్నట్లుగా ఒక సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఐఐటీ స్టూడెంట్స్ కూడా సినిమాల్లో చూపించే, అప్పుడప్పుడూ బయట కనిపించే కాలేజీ కుర్రాళ్లే అని నిరూపితమయ్యే సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతుంది.

వివరాల్లోకి వెళ్తే ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ ఐఐటీలో వార్షిక స్పోర్ట్స్ ఈవెంట్ జరుగుతోంది. ఈ క్రమంలో రెండు కబడ్డీ జట్ల ఆటగాళ్ల మధ్య రసవత్తర పోరు జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈ రెండు జట్ల ఆటగాళ్ల మధ్య ఏదో విషయంపై చిన్న వాగ్వాదం జరిగింది. అది కాస్త చినికి చినికి గాలివానగా మారింది.

అవును ఐఐటీ కాన్పూర్ లో రెండు జట్ల మధ్య జరుగుతున్న కబడ్డీ మ్యాచ్ లో ఏదో ఒక విషయంపై చిన్న వాగ్వాదం జరిగింది. అది కాస్తా ఒకరిద్దరూ విద్యార్థుల్ మధ్య గొడవ కాస్తా రెండు గ్రూపుల తగాదాగా మారింది. దీంతో రెండు గ్రూపుల సభ్యులు ఒకరినొకరు మీద పడి మరీ కొట్టుకున్నారు. అంతటితో ఆగలేదు ఆయుదాలుగా కుర్చీలను మలుచుకున్నారు.

ఈ గొడవలో కుర్చీలకు పని చెప్పారు రెండు వర్గా మధ్య విద్యార్థులు. కుర్చీలిచ్చుకుని కొట్టుకుంటూ, కింద పడి తన్నుకుంటూ, పిడి గుద్దులు గుద్దుకుంటూ ఒకరిపై ఒకరు విచక్షణా రహితంగా దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో రెండు వర్గాలకు చెందిన విద్యార్థులకూ గాయలయ్యాయి. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి.

అయితే ఈ గొడవ ఈ స్థాయిలో జరగడానికి గల స్పష్టమైన కారణాలు తెలియనప్పటికీ గొడవ మాత్రం కాస్త గట్టిగానే జరిగిందనే విషయం వీడియోలో స్పష్టమవుతోంది. దీంతో ఈ ఘటన జరుగుతున్న సమయంలో మహిళా క్రీడాకారులు భయపడి బయటకి పారిపోతున్న దృశ్యాలు కూడా బయటకి వచ్చాయి.

# వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయి: పరుచూరి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గర పడ్డాయని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అనకాపల్లి ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు అన్నారు స్థానిక కోట్ని వీధిలో ఆదివారం రాత్రి జనసేన పార్టీ కార్యాలయాన్ని పరుచూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన అంతమొందించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మద్య నిషేధాన్ని ప్రకటిస్తామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో మద్యాన్ని ఎరులే పారించారని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడారని ఆయన విమర్శించారు. తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు వెళ్లి అనకాపల్లిలో వైసీపీని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. వై నాట్ 175 అన్న జగన్ మోహన్ రెడ్డిని ఎందుకు రాష్ట్రం నుంచి తరిమివేయాలని తెలియజేసే 120 ప్రశ్నలతో కూడిన పాంప్లెట్ ను తెలుగుదేశం జనసేన పార్టీ రంగులతో ముద్రించి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. తెలుగుదేశం జనసేన కార్యకర్తలు నాయకులు ఈ ప్రచారాన్ని వార్డుల్లో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. అనకాపల్లిలో జనసేన జెండా ఎగురవేయాలని, ప్రతి వార్డులో కమిటీలు తక్షణమే నియమించి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని జన సైనికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జనసైనికులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు పరుచూరి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యాలయానికి ఉచితంగా ఆఫీసు ఇచ్చిన రాజేష్‌ను పరుచూరి ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. అంతకు ముందు రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు కోట్ని సూరిబాబు, మజ్జిశ్రీనివాసరావు, దుడ్డు నాగేశ్వరరావు, సేనాపతి గణేష్, (బాలు) వీర మహిళ స్వాతి, అడ్వకేట్లు కళావతి, రామచంద్రరావు, జనసేన టౌన్ వర్కింగ్ కమిటీ సభ్యులు గంట గోవిందా, శ్రీకాకుళపు జగ్గారావు, శిరసాపల్లి ప్రసాద్, టిడిపినాయకులు కోట్ని రాంబాబు, కోటిని రామకృష్ణ, తలారి లక్ష్మీప్రసాద్ బైండింగ్ శ్రీను, తెలుగు మహిళలు కోటినీ ఉమా, బిశెట్టిహేమ, కాయలప్రసన్నలక్ష్మి, పాల్గొన్నారు.

# 4 నెలలు గడుస్తున్నా ఇంకా మార్చురీలోనే 28 గుర్తుతెలియని మృతదేహాలు!

భువనేశ్వర్: ఒడిసా మూడు రైళ్ల దుర్ఘటన ఇంకా కళ్లముందే కదలాడుతూనే ఉంది. దేశ రైల్వే చరిత్రలో అత్యంత ఘోర ప్రమాదంగా ఇండియన్ రైల్వే ఒడిశాలోని బహనాగ మూడు రైళ్ల యాక్సిడెంట్‌ను పేర్కొంది. ఈ ఏడాది జూన్ 2వ తేదీన ఓడిశాలోని బాలాసోర్ జిల్లాలోని బహనాగ బజార్ రైల్వేస్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 297 మంది మరణించగా, 1100 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన జరిగి 4 నెలలు గడుస్తున్నా ఇంకా 28 మృతదేహాలను గుర్తించలేదు. ప్రమాదం తర్వాత మృతదేహాలను భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు. వాటిల్లో 28 మృతదేహాలు ఇప్పటికీ మార్చురీలోనే ఉన్నాయి. ఈ మృతదేహాలను తొలగించే బాధ్యతలను రైల్వే విభాగం భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించింది. వీరిని శాస్త్రీయంగా ఖననం చేసేందుకు పౌర సంస్థ ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని జారీ చేసింది.

ఆ మృతదేహాలకు సంబంధించిన వారు ఎవ్వరూ రాకపోవడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో అధికారులే ఆ 28 డెడ్‌బాడీస్‌కు అంత్యక్రియలు



నిర్వహించనున్నట్లు ఎస్‌ఓపీ జారీ చేశారు. సీబీఐ అధికారుల సమక్షంలో మృతదేహాలను కార్పొరేషన్‌కు అప్పగిస్తామని, మంగళవారం అంత్యక్రియలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని బీఎమ్సీ మేయర్ సులోచన దాస్ మీడియాకు తెలిపారు. రైలు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) మృతదేహాలకు శాస్త్రీయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించాలని కోరుతూ ఖుర్దా జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసింది. దీంతో బీఎమ్సీ ఈ మేరకు మృతదేహాల ఖననం ప్రక్రియను ప్రారంభించిందని అధికార వర్గాలు తెలిపాయి. రాష్ట్ర, కేంద్రం, జాతీయ మానవ హక్కుల కమిషన్‌ల నియమ నిబంధనల ప్రకారం భువనేశ్వర్ ఎయిమ్స్ డైరెక్టర్ మృతదేహాలను దహన సంస్కారాల కోసం బీఎమ్‌సీ ఆరోగ్య అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. బీఎమ్సీ జారీ చేసిన SOP ప్రకారం మొత్తం ప్రక్రియ వీడియో తీయనున్నట్లు ఆయన వివరించారు.

కాగా ఈ ఏడాది జూన్ 2న సాయంత్రం 7 గంటల సమయంలో షాలిమార్-చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, బెంగళూరు-హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైలు ప్రమాదానికి గురయ్యాయి. ఈ రైలు ప్రమాద ఘటన జరిగిన తర్వాత 162 మృతదేహాలను నగరంలో భువనేశ్వర్ ఎయిమ్స్‌కు తరలించగా, అందులో 81 మృతదేహాలను మొదటి దశలో మృతుల కుటుంబ సభ్యులకు అప్పగించారు. డీఎన్ఏ టెస్టుల అనంతరం మరో 53 మృతదేహాలను గుర్తించి కుటుంబ సభ్యులకు అందజేశారు. అయితే వీటిల్లో 28 మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేదని అధికారులు తెలిపారు. పారాదీప్ పోర్ట్ ట్రస్ట్ నుంచి సేకరించిన ఐదు డీప్ ఫ్రీజర్ కంటైనర్లలో ఈ మృతదేహాలను భద్రపరిచారు. ఈ మృతదేహాల కోసం ఇప్పటి వరకూ ఎవరూ రాకపోవడంతో ప్రభుత్వమే మృతదేహాలకు లాంఛనంగా అంత్యక్రియలు నిర్వహించేందుకు సిద్ధమైంది.

# ఒకటి రెండూ కాదు....
## రూ. 60 వేల కోటు దానం..!

ఒక సామాన్యుడు... వేల కోట్ల రూపాయలు సంపాదించడం ఓ అద్భుతమైతే, ఆ సంపాదన అంతా అర క్షణంలో దానం చేయడం

మహాద్భుతం. ఆ మహాదాతే ప్రపంచానికి ఆలస్యంగా పరిచయ మైన... చార్లెస్ చక్ ఫీనీ. పదిహేనేళ్లపాటు మూడో కంటికి తెలియకుండా గుప్తదానాలు చేసిన అపర కుబేరుడాయన.

బతికి ఉండగానే దాదాపు 60 వేల కోట్ల యావదాస్తినీ దాన ధర్మాలకు దారాదత్తం చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మహా మనిషి ఫీనీ జీవితం అనుభవాలూ, అద్భుతాలతో నిండిన ఓ మహాగ్రంథమే!

మళ్లీ మళ్లీ ఆలోచించుకోండి. కావాలంటే ఒకటి కాదు ఐదారేళ్లు సమయం తీసుకోండి. ఒక్కసారి డాక్యుమెంట్లపై సంతకం పెట్టారంటే మీ సంపాదన మీద మీకే హక్కు ఉండదు. మళ్లీ కావాలనుకున్నా తిరిగి రావడం కష్టం' అంటున్నారు చార్లెస్ చక్ ఫీనీ ఎదురుగా కూర్చున్న లాయర్లు. ఫీనీ ఒక్కసారి నిర్ణయం తీసుకున్నా రంటే దాని వెనక ఎంతో ఆలోచనా... మరెంతో ముందు చూపూ ఉంటాయి.

అందుకే లాయర్ల మాటలు పట్టించుకోకుండా ముందు సంతకం ఎక్కడ పెట్టాలో చెప్పండి' అని ఒక్క మాటలో తేల్చేసి చిన్న సంతకంతో వేల కోట్ల ఆస్తుల్ని - స్వచ్ఛంద సేవకి అప్పగించేశారు. ఫీనీ, ఆ రోజున అపర కుబేరుడిగా గుమ్మం దాటిన ఆయన -సంపదను దానం చేశాక ఓ సామాన్యుడిగా కళ్లలో సంతోషాన్నీ గుండెలనిండా సంతృప్తినీ నింపుకుని ఇంటికి తిరిగొచ్చారు. వారెన్ బఫెట్, బిల్ గేట్స్ వంటి ఎందరో బిలియనీర్ల చేత 'మా హీరో చక్ ఫనీ' అని అనిపించుకున్నారు.

అంతటి శ్రీమంతులకే స్ఫూర్తిగా నిలిచిన ఫీనీ ఒకప్పుడు అతి సామాన్యుడు ఆ తరవాతే సంపన్నుడై మహాదాతగా మారారు. మళ్లీ సామాన్యుడిగా ఇంకో జీవితాన్ని మొదలు పెట్టారిప్పుడు.

అది 1881... న్యూజెర్సీలోని ఎలిజబెత్ ప్రాంతంలో ఐర్లాండ్ నుంచి వలస వచ్చిన కుటుంబంలో జన్మించారు ఫీనీ. తండ్రి బీమా సంస్థలో ఉద్యోగి. తల్లి నర్సు వాళ్ల చిన్నారి ఫీనికి విలాసవంతమైన జీవితాన్ని ఇవ్వకపోయినా ఇతరులకు సాయపడే తత్వాన్నీ, కష్టపడే గుణాన్నీ అలవర్చారు. ఫేనీ తల్లి - రోజంతా నర్సుగా పనిచేసి రాత్రిపూట రెండో ప్రపంచ యుద్ధంలో గాయపడిన వారికి ఉచితంగా చికిత్స చేసేవారు. తండ్రి తన కష్టాన్ని చూపించి 'ఏదీ ఊరకే రాదు మన కష్టమే మనల్ని నడిపిస్తుందని తెలియజెప్పేవారు.

అలా పెరిగిన ఫీనీ డబ్బు సంపాదన మీద దృష్టి పెట్టి సెలవుల్లో గ్రీటింగు కార్డులు అమ్మేవారు. శీతకాలంలో ఇళ్లముందు పేరుకుపోయిన మంచును తొలగించి అందుకు డబ్బు తీసుకునేవారు. అలా చదువుకున్న ఫీనీ పైతరగతులకు వెళ్లడం ఖర్చుతో కూడుకున్న పని. అదే మిలిటరీలో నాలుగేళ్లు సేవ చేస్తే ఆ తరవాత ప్రభుత్వమే స్కాలర్‌షిప్పు ఇచ్చి చదివిస్తుంది.

అందుకే 1949లో ఎయిర్ఫోలో చేరి కొరియా యుద్ధంలో నాలుగేళ్లు రేడియో ఆపరేటర్‌గా పనిచేశారు. ఆ తరవాత కార్నల్ యూనివర్సిటీలో సీటు సంపాదించి హెూటల్ మేనేజ్‌మెంట్‌లో గ్రాడ్యుయేషన్‌కి చేరారు. విద్యార్థులు ఆకలితో ఉండటం, అందుబాటులో తినడానికేమీ లేకపోవడం చూసి శాండ్ విచ్లు చేసి క్యాంపస్లో అమ్మడం మొదలు పెట్టారు.

అలా వచ్చిన డబ్బును తల్లిదండ్రులకు పంపడంతో పాటు తాను చదువు కున్న స్కూలుకీ విరాళమిచ్చేవారు. అలా 1958లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఫీనికి మరో ఆరునెలలు స్కాలర్‌షిప్పు రావాల్సి ఉంది. దాని కోసం ఇంకా న్నాళ్లు చదవాలి. అందుకే వెతికి మరీ ఫ్రాన్సులోని ఓ మారుమూల ప్రాంతంలో తక్కువ ఖర్చు అయ్యే యూనివర్సిటీలో పొలిటికల్ సైన్సు చదవడానికి అప్లై చేసి సీటు తెచ్చుకున్నారు. ఎక్కడ ఉన్నా డబ్బు సంపాదించడం ఎలాగా అని ఆలోచించే ఫీనీ ఖాళీగా ఉండకుండా నేవీ వాళ్ల పిల్లలకు సమ్మర్ క్యాంపులు నిర్వహించేవారు. అక్కడే ఫీనీ జీవితం మలుపు తిరిగింది. ఓ ఆంగ్లేయుడి ద్వారా అమెరికా నేవీతో సత్సంబంధాలు ఏర్పడ్డాయి.

ఆ పరిచయంతో నేవీ వాళ్లకి ఇంటికే లిక్కర్ హెూం డెలివరీ ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. ఫ్రాన్సులో షిప్పులు బయల్దేరేముందే వారి వద్ద ఆర్డర్లూ, డబ్బులు తీసుకునే వారు. అక్కడ తక్కువ ధరకి లిక్కరు కొని ఆ పార్శి శని నేవీ వారి సాయంతోనే కస్టమ్స్ మినహాయిం పుతో అమెరికాకు చేర్చేవారు. ఆ తరవాత స్థానిక రైల్వే కొరియర్ సంస్థల సాయంతో నేవీ అధికారు లకు తక్కువ ధరకే హెూం డెలివరీ ఇచ్చేవారు.

పెట్టుబడి లేకుండా చేసే ఆ వ్యాపారంలో అధిక లాభాలను కళ్లజూశారు. ఫీనీ. ఆ తరవాత నేవీ అధికారులు పెర్ఫ్యూమూ, కార్లూ, ఇతర వస్తువులు కూడా సప్లై చేయమని అడగడంతో లిక్కర్ మొదలు.. దాదాపు ఓ యాభై రకాల వస్తువుల్ని అమెజాన్ తరహాలో అప్పట్లోనే హెూం డెలివరీ ఇవ్వడం మొదలు పెట్టారు. అదంతా ఫ్రాన్సులోనే ఉండి నడిపేవారాయన. అక్కడే డానియల్ అనే అమ్మాయితో ప్రేమలోపడి ఆమెని పెళ్లి చేసుకున్నారు.

వీరికి ఐదుగురు సంతానం, నష్టం పట్టించుకోకుండా కొన్నాళ్లకి విమానాశ్రయాల్లో కస్టమ్స్ సుంకం లేకుండా వస్తువులు అమ్మే షాపులు అమ్మకానికి ఉన్నాయని తెలుసుకున్నారు సీనీ. అప్పటికి హెూనోలులు, హవాయి, హాంగ్ కాంగ్ లో మూడు మాత్రమే ఆ షాపులు ఉన్నాయి.

మరో స్నేహితుడితో కలిసి నష్టాల్లో ఉన్న ఆ షాపుల్ని తీసుకుని డ్యూటీ ఫ్రీ ఆ షాపు పేరిట తన భార్య పేరు మీద రిజిస్టర్ చేయించారు. ఆ సమయంలో లిక్కర్ హెూండెలివరీ అందించే సంస్థ పది కోట్ల నష్టంలో ఉన్నట్టు తెలిసింది. ఆరా తీస్తే స్థానికంగా పని చేసిన సిబ్బంది ట్యాక్సులు కట్టకపోగా ఆదాయాన్ని దుర్వినియోగం చేశారని అర్థమైంది.

బాగా వృద్ధి చెందింది. అనుకున్న ఆ వ్యాపార సామ్రాజ్యం 1965లో ఒక్కసారిగా కుప్ప కూలింది. ఆర్థిక సంక్షోభం ఫేనీని తల కిందులు చేసింది. అయినా ఆయన ఎదుట ఒకదారి మూసుకుపోతే తన దూర దృష్టికి పది దారులు కనిపించేవి. అందుకే ఎక్కడా తగ్గకుండా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ట్యాక్సులు చెల్లించడానికి వాయిదాలు అడిగి, మళ్లీ వ్యాపారాల్లో మునిగిపోయారు. ఆ తరవాత హవాయికి మకాం మార్చి 'డ్యూటీ ఫ్రీ షాపు'ను మరింత బలోపేతం చేశారు. జపాన్, కెనడా, వియత్నాం వంటి దేశాలకు వ్యాపారాలను విస్తరించారు.

లాభాలనే పెట్టుబడిగా పెడుతూ వ్యాపారంలో ఒక్కో అడుగు ముందుకు వేశారు.

మొదట్లో విమానాశ్రయాల్లో 10/10 చదరపు అడుగుల స్థలంలో ఉన్న డ్యూటీ ఫ్రీ షాపుల్ని క్రమంగా 80 వేల చదరపు అడుగుల స్థాయికి తీసుకొచ్చారు. అలా రోజుకి కోట్ల రూపాయల మేర అమ్మకాలు సాధించారు. కొంత కాలానికి సొంతంగానూ కొన్ని వ్యాపారాలు మొదలు పెట్టారు. కుటుంబం కోసం విలాస భవనాలు, విమానాలు, షిప్పులు కూడా కొనుగోలు చేశారు.

కానీ ఆయన మాత్రం వారు. అయితే సొంత వ్యాపారాలు మొదలు పెట్టాక ఫీని ఆదాయం రూ. 15 వేల కోట్లకు పైనే ఉన్నట్టు తేలింది. దాంతో ఆయనలో అంతర్మథనం మొదలైంది. 'ప్రపంచంలో కోటాను కోట్ల మంది పేదరికంతో బాధపడుతున్నారు.

నేను సంపదను ఇలా పోగేసుకోవడం మంచి దేనా? ఈ డబ్బును నేనేం చేయాలి? నా భార్యా పిల్లలు బతకడానికి కొంత మొత్తం సరిపోతుంది. అలాంటప్పుడు ఈ డబ్బు మొత్తం ఇస్తే వాళ్లని సోమరి పోతుల్ని చేసినట్టే కదా.. అని పరిపరి విధాలుగా ఆత్మశోధన చేసుకున్నారు. ఆ తరవాత కొన్ని రోజులకు భార్యా పిల్లల్ని పిలిచి... వాళ్లతో మాట్లాడి వాళ్లకు ఎంత కావాలో తీసుకోమని చెప్పి ఆస్తిని సేవకు కేటాయించాలనుకుంటున్నట్టు మనసులో మాట చెప్పారు. అలా 1981లో 'ది అట్లాంటిక్ ఫిలాంత్రపీస్' పేరుతో స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. ఫీనీ. 15 ఏళ్లు గుప్తదానాలు తన సేవా కార్యక్రమాలు ఎవరికీ తెలియ కుండా ఉండాలని బెర్ముడా ద్వీపంలో స్వచ్ఛంద సంస్థను రిజిస్టర్ చేశారు.

అలానే తను సాయం చేసేవారికి చెట్లు ఇస్తే పేరు బయటకు తెలుస్తుందని, గోప్యత కోసం న్యూయార్క్ లోని బిలియనీర్ల బ్యాంకులో ఖాతా తెరిచి క్యాషియర్ చెక్కులు తీసుకుని ఇచ్చేవారు. అంతేకాదు ఎవరికి చెక్ ఇచ్చినా వారి రికార్డుల్లోనూ, వారు కట్టించే భవనాల మీదా తన పేరు లేకుండా చూడాలనే నిబంధన పెట్టేవారు.

ఆయన ఎక్కువగా యూనివర్సిటీల భవనాలూ సదుపాయాల కల్పనకీ, విద్యార్థులకు స్కాలర్‌షిప్పులకి నిధులు కేటాయించేవారు. ఇందుకోసం ఫీనీ ప్రత్యేకంగా ఓ బృందాన్ని ఏర్పాటు చేసి తన అవసరం ఎక్కడుందో వెతకమని చెప్పేవారు. వాళ్లు ప్రపంచవ్యాప్తంగా పర్యటించి విద్యా, వైద్యం, మానవహక్కులు తదితర రంగాల్లో ఉన్న అవసరాల్ని గుర్తించి అందుకేం చేస్తే బాగుంటుందో ప్రణాళికలు వేసి ఫేనీతో చర్చించి వాటిని అమలు పరిచేవారు. అలా గుప్త దానాలు చేసే ఫేనీ ఫోర్బ్స్ జాబితాలో 23వ స్థానంలో ఉన్నట్టు తొలిసారి 1988లో ఆ పత్రిక ప్రచురించింది. వారిని సంప్రదించి తన పేరును ఆ జాబితా నుంచి తొలగించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసినా ఫలించలేదు.

అయితే ఫీనీ పేరు తొలిసారి రావడం, .. బయట ఎక్కువగా తెలియకపోవడంతో ఎవరూ ఆయన గురించి పట్టించుకోలేదు. కానీ 1997లో ఆయనే స్వయంగా బిలియనీరుగా తన పేరును ప్రకటించుకోవాల్సి వచ్చింది.

ఎందుకంటే ఫీనికి భార్యతో విభేదాలు రావడం, డ్యూటీ ఫ్రీ షాపుల షేర్లు అమ్మ కానికి పెట్టడం రెండూ ఒకేసారి జరిగాయి. అప్పుడు ఆ షాపు షేర్లు కొన్ని ఫిలాంత్ర పీస్ సంస్థ పేరిట ఉండటంతో భాగస్వాము లకు సేవా కార్యక్రమాల గురించి తెలియడంతో వాస్తవాలు బయటకు వచ్చాయి. ఆ సమయంలోనే ఫీనీ భార్యాపిల్లలు కొన్ని ఆస్తులు తీసుకుని ఆయనకి దూరంగా వెళ్లి పోయారు. ఆ తరవాత తన సెక్రటరీని రెండో పెళ్లి చేసుకున్న ఫీనీ తన వద్ద మిగిలి ఉన్న దాదాపు రూ. 80వేల కోట్ల సంపదను 'ది అట్లాంటిక్ ఫిలాంత్రపీస్' సంస్థ పేరిట రాసి బతికుండగానే ఆ డబ్బంతా ఖర్చు పెట్టాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2007లో తన బయోగ్రఫీతో తన జీవితాన్ని ప్రపంచానికి పరిచయం చేసి బిలియనీర్లకి ఆదర్శంగా నిలిచారు.

ఆ స్ఫూర్తితోనే వారెన్ బఫెట్, బిల్ గేట్స్ వంటి ప్రముఖులు కూడా ముందుకొచ్చి తమ సంపాదనలో కొంత భాగం సేవకు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. గివింగ్ ప్లెడ్జ్ ఉద్యమం కూడా మొదలై పలువురు బిలియనీర్లని సేవ దిశగా నడిపించింది.

సేవాకార్యక్రమాలు ఫీనీ యావదాస్తినీ సేవకు కేటాయించాక తను చేయాలనుకున్న కార్యక్రమాలన్నీ 2020 సెప్టెంబరు కల్లా పూర్తి చేసి స్వచ్ఛంద సంస్థను మూసివేయాలని తొలినాళ్లలోనే నిర్ణయించుకున్నారు. అలా అప్పట్నుంచీ అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్, సౌత్ ఆఫ్రికా, ఇజ్రాయెల్, క్యూబా, బెర్ముడా, వియత్నాం వంటి దేశాల్లో విద్య, మానవ హక్కుల ఉద్యమాలు, ప్రజారోగ్య సంరక్షణ, యూనివర్సిటీ భవనాల నిర్మాణం వంటి వాటికోసం వేల కోట్లు కేటాయించారు. చివరిగా న్యూయార్క్ రూజ్ వెల్ట్ ద్వీపంలో టెక్నాలజీ క్యాంపస్ నిర్మాణం కోసం రూ.2,588 కోట్లు విరాళంగా ఇచ్చారు. ఈ మధ్యనే ఆ పనులు పూర్తి కావడంతో సెప్టెంబరు 14న ఫీనీ సేవా ప్రయాణానికి ముగింపు పలికారు. గత నాలుగేళ్లుగా ఆయన రెండో భార్య హలా ఫీనీతో కలిసి శాన్ ఫ్రాన్సిస్కోలోని ఓ డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్లో అద్దెకి ఉంటున్నారు. సొంత ఇల్లూ, కారూ కూడా లేని ఫీనీ బతికి ఉండగానే దానం చేయమని చెబుతూ దాన్ని ఆచరణలో పెట్టి మహాదాతగా చరిత్రలో నిలిచిపోతారనడంలో అతిశయోక్తి ఏముంది.

# చెలిమితోడ

డా. కొచ్చర్లకోట వెంకట సత్యనారాయణ మూర్తి
(Dr.kvs), 9538742224

## స్వయంకృషి

ఆ.వె. కష్టమింత లేక కడుపు నింపు కొరకు
కామధేను రాదు కాసులీయ
వరము పొందనీవు వాశిష్ఠుడవుగావు
బలిమినెపుడు నమ్ము చెలిమి తోడ

## కడు పేద ఎవరు?

ఆ.వె. తనకుగల చదువును తగిన రీతులతోడ
పరులకింత కూడ పంచకున్న
కావ్యసారమున్న కడుపేదయతడని
చెప్పుచుంటి నేను చెలిమితోడ

# విజయవాడలో జగన్ అలీబాబా 8 వేల దొంగల సభ - పీలా

వైసిపి సభలకు 144 సెక్షన్, పోలీసు యాక్టు-30 వర్తించదా ?
డిజిపిని ప్రశ్నించిన మాజీ శాసనసభ్యులు పీలా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** టీడీపి ప్రభుత్వం హయాంలో ఫైబర్‌నెట్ ప్రాజెక్టులో ప్రభుత్వం 300కోట్ల పెట్టుబడితో 900కోట్లు లాభం వచ్చిందన్నారు. మరి అలాంటప్పుడు అవినీతి ఎలా జరుగుతుందని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. విజయవాడలో జరిగింది జగన్ రెడ్డి అలీబాబా 8వేల దొంగల సభ అనీ ఆరోపించారు.నష్టాలు లేని ఫైబర్ నెట్ ప్రాజెక్టు, నిర్మించని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డులో చంద్రబాబు, లోకేష్ లపై అక్రమ కేసులు పెట్టారు అని అన్నారు. విజయవాడ సభతో రాష్ట్రాన్ని ఎలా దోచుకోవాలో జగన్ రెడ్డి వైకాపా తమ నాయకులకు దిశానిర్దేశం చేశాడు అని విమర్శించారు.జగన్ రెడ్డి వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబుపై అక్రమ కేసులను బనాయించారని ఆరోపించారు. సోమవారం అనకాపల్లి పట్టణం స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో 144సెక్షన్, పోలిసు యాక్టు-30 అమలులో ఉంటే విజయవాడ మీటింగ్ కు అనుమతి ఎలా ఇస్తారు అనీ డీజీపీనీ ప్రశ్నించారు.1200వేల కోట్లు ప్రజాధనం భారతీ రెడ్డి కంపెనీలకు దోచిపెట్టారు అని ఆరోపించారు.కల్తీ మద్యం,నాటుసారా రాష్ట్రంలో ఏరులై పారుతుందనీ, కల్తీ మద్యం త్రాగి మరణించిన వారివి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని అన్నారు. వైకాపా ప్రభుత్వమే కల్తీ మద్యం అమ్ముతుంటే ప్రజల ప్రాణాలకు రక్షణ ఎక్కడ? అని ప్రశ్నించారు. ఒక్క కల్తీ మద్యంలోనే జగన్ రెడ్డి అండ్ కో 41వేల కోట్ల రూపాయలను దోచేశారు అని అన్నారు. దేశంలోనే అతిపెద్ద ఆర్థిక నేరగాడు జగన్ మోహన్ రెడ్డి అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి, క్లస్టర్ ఇన్‌చార్జి తలారి కాశీ నాయుడు పాల్గొన్నారు.

# టెన్నికాయిట్ స్వర్ణపతక విజేతలకు విమానాశ్రయంలో ఘన స్వాగతం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దక్షిణాఫ్రికాలో జరిగిన ఐదవ ప్రపంచ కప్ టెన్నికోయిట్ ఛాంపియన్షిప్‌లో పాల్గొని స్వర్ణపతకాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు ఆర్. మౌనిక, జి.హేమమాధురి, ఎం.డి. రామారావు, వి. వినయ్ కుమార్‌లకు విశాఖపట్నం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కర్షక దేవోభవ కన్వీనర్ ఆడారి కిషోర్ కుమార్, ఆంధ్రప్రదేశ్ టెన్నికోయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే.ఎన్.వి సత్యనారాయణ రాష్ట్ర కోశాధికారి పి. తవిటయ్య, రాష్ట్ర కబాడీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి శ్రీనివాసరావు, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం.వి నాగేశ్వరరావు, విజయనగరం జిల్లా కార్యదర్శి కే. రామారావు, బీడీ. సాగర్, జి. రాజు, ఎం శ్రీనివాసరావు, ఎం.తిరుపతిరావు, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించారు.

# వైయస్ఆర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం నలుగురు మృతి



**వైయస్సార్ జిల్లా:** వైఎస్ఆర్ జిల్లాలో సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తి శివారులో ఆర్‌టిసి బస్సు - ఆటో ఎదురెదురుగా ఢీకొనడంతో నలుగురు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు.

మృతులు మహమ్మద్(25), హసీనా(25), అమీనా(20), షాకీర్(10)గా గుర్తించారు. మృతులు కడప జిల్లాలో ఆజాద్‌నగర వాసులుగా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను క్రేన్ సహాయంతో పక్కకు తొలగించారు. ఇతర వివరాలు తెలియాల్సి ఉంది. పులివెందుల డీపోకు చెందిన బస్సు శ్రీశైలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# జగన్‌కి మరొక అవకాశం ఇస్తే పీల్చే గాలికీ పన్నువేస్తాడు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని 84వ వార్డు కొత్తూరు నరసింగరావు పేటలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాధంశెట్టి నీలబాబు అధ్యక్షతన, మాజీ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో 'బాబుతో నేను' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. మళ్ళీ జగన్‌కు వోటు వేసి గెలిపిస్తే, ఈ సారి పీల్చే గాలికి కూడా పన్ను వేస్తాడు అని ప్రజలను హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు క్షేమంగా తిరిగి రావాలని శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సంధర్బంగా అమ్మవారికి 108 కొబ్బరికాయలను తెలుగు తమ్ముళ్ళు, మహిళలు కొట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సిరసపల్లి సన్యాసి రావు, జాజిమొగ్గల అప్పలరాజు, కోనేటి పైడి రాజు, సిరసపల్లి పైడి రాజు, బిఎల్ఎ కసిరెడ్డి వినోద్ కుమార్, చూచి కొండ రమణ,షేక్ అప్పారావు, కసిరెడ్డి కొండ బాబు, నడిపల్లి హరి కృష్ణ, శ్రీను , ప్రసాద్,చెక్క లక్ష్మి,సిరసపల్లి రాజు, సత్తిబాబు, మడక సూర్య లక్ష్మి, షేక్ కొండా బాబీ, వర లక్ష్మి, పళ్ళిన గంగా భవాని, పోతురాజు, గంట్ల కృష్ణా ప్రసాద్, కరణం కోటి, తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి వాకర్స్ క్లబ్ అధ్యక్షునిగా సాంబశివ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 2024వ సంవత్సరానికి గాను జార్జ్ క్లబ్‌లో జరిగిన అనకాపల్లి వాకర్స్ క్లబ్ ఎన్నికలలో అధ్యక్షులుగా యల్లపు సాంబశివరావు (శివ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్శిగా బీశెట్టి రామకృష్ణ, కోశాధికారిగా రాపేటి నారాయణరావులను కూడా ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. సుమారుగా 35 మంది వాకర్స్ హాజరు అయ్యారు. కార్యక్రమంలో గౌరీపతి, బీవీ రమణ, దేవుళ్ళు, బుద్ధ అప్పారావు శాలువాతో శివని సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.నూకరాజు, బుద్ధ శ్రీనివాస్ రావు, బొడ్డేడ శేషు, చవితిన నరసింగరావు, కుండల రామకృష్ణ, కేటీవీ సత్యనారాయణ, గంటి రవి మొదలగు వాకర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10 న ఏపిఎస్సిపిసిఆర్ సభ్యులు సీతారాం అనకాపల్లిలో పర్యటన

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 10 మంగళవారం నాడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపిఎస్సీపిసీఆర్) సభ్యులు గొండు సీతారాం అనకాపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. మంగళగిరి నుండి ఆరోజు ఉదయం 9 గంటలకు పట్టణానికి చేరుకోనున్న ఆయన మహా విశాఖ నగర పాలక సంస్థ, అనకాపల్లి జోన్ విభాగం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వంలు సం యుక్తంగా ప్రజా ప్రతి నిధులు, వార్డుల మహిళా సంరక్షణ కార్యదర్శులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,సిబ్బందికి 2006,బాల్య వివాహాలు నిషేధ చట్టం, జి.ఓ.నెంబర్.31 పై గుండాల జంక్షన్, కమ్యూనిటీ హాల్లో నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 2 గంటలకు జివిఎంసి టౌన్ గర్ల్స్ హైస్కూల్ లో జిల్లా విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో బాలల హక్కుల పరిరక్షణలో మండల విద్యా శాఖాధికారులు పాత్ర అనే అంశంపై జరగనున్న సమావేశంలో ఆయన పాల్గొనున్నారు. సమయానుసారంగ వివిధ ప్రభుత్వ,ప్రైవేటు,కార్పోరేట్ స్కూళ్లను ఆకస్మికంగా సందర్శించే అవకాశం ఉందని,అనంతరం ఆయన రోడ్ మార్గాన మంగళగిరికి పయనం కానున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

# శ్రీ సర్వకామదాంబ ఆలయంలో ఘనంగా దసరా ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 15వ తేదీ నుండి స్థానిక కోట వీధిలో వెలసిన శ్రీ భోగ లింగేశ్వర స్వామి ఆలయంలోనున్న శ్రీ సర్వకామదాంబ అమ్మవారి శరన్నవరాత్రులు ఘనంగా ప్రారంభం అవుతాయని ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు తెలిపారు. శరన్నవరాత్రుల సందర్భంగా దేవస్థానము నందు మాలధారణలు, ప్రత్యేక సామూహిక కుంకుమ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, లలితా సహస్ర నామాలు, దసరా రోజున జమ్మి చెట్టు వద్ద శమీ పూజ జరపబడుతుందన్నారు. ఈ శరన్నవరాత్రులలో వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు అని అన్నారు. ఆదివారం సర్వకామదాంబ ఆలయంలో పేరూరు వేణు ఆధ్వర్యంలో జరిగిన రాహుకాల నిమ్మకాయల పూజలో ధర్మకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# స్థానికుడి లేఖకు సానుకూల స్పందన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 20వ వార్డు పెదవాల్తేరు మునసబు వారి వీధిలో కాలవలు సిసి రోడ్లు వేసి రెండు సంవత్సరాలు పూర్తి కాకముందే డ్రైనేజీ మేన్‌హోల్ రోడ్డు స్థాయికన్నా కిందకి వెళ్ళిపోయింది.

వర్షం వస్తే మురుగునీరు, వర్షపునీరు రెండు కూడా కలిసి పొంగిపోయి రోడ్లు మునిగిపోతున్నాయి.

దీనివల్ల చిన్నపిల్లలు, వృద్ధులు ఆ రోడ్డుపై తిరుగడానికి ఇబ్బంది పడుతున్నారు. పొలిరెడ్డి అనే స్థానికుడు దీనిని గమనించి జీవీఎంసీ కమిషనర్‌కి లేఖ రాసి పంపించారు. కమిషనర్ ఆ లేఖని అందుకున్న వెంటనే స్పందించి, పని చేసి పెడతామని హామీ ఇచ్చారని పొలిరెడ్డి విశాఖ సమాచారమ్ ప్రతినిధికి తెలిపారు.

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం మెరైన్ లివింగ్ రిసోర్సెస్ విభాగం ఆధ్వర్యంలో మైక్రో ప్లాస్టిక్స్ ఇన్ మెరైన్ ఎన్విరాన్‌మెంట్ అంశంపై మూడు రోజుల శిక్షణ తరగతులు సోమవారం ముగిసాయి. ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత ముగింపు సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య కె.సమత మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించాలని సూచించారు. ప్లాస్టిక్ కాలుష్యం ఫలితంగా సముద్ర జీవులకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు.

యూరోపియన్ కమీషన్ అందించిన ప్రాజెక్టులో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మెత్తం 25 మంది పరిశోధకులు, అధ్యాపకులు, సహాయ ఆచార్యులు, మత్స్యశాఖ, జీవీ ఎంసీ అధికారులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య పి. జానకీరామ్, డాక్టర్ కె.ఉమాదేవి, విభాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యవరంలో జగనన్న ఆరోగ్య సురక్షను సందర్శించిన ఎమ్మెల్యే



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య సంరక్షణను ప్రధాన ద్యేయంగా చేసుకుని వారందరికి ఉచితంగా కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందిస్తూ కావాల్సిన మందులను కూడా ఉచితంగా అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశ్యమని సోమవారం నాడు మండలంలో బయ్యవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిభిరాన్ని సందర్శించిన యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ,ఎమ్మార్వో ఎస్. రాణిఅమ్మాజీ, ఎంపిడిఓ అప్పలనాయుడు, ఎంపిపి బోదెపు గోవింద్,సర్పంచ్ లు,వైసీపీ నాయకులు గొన్నాబత్తుల శివ,గంధం శివ,వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బైరా ఫౌండేషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పైలా



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ పారిశ్రామిక వేత్త, బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తిని హైదరాబాద్‌లో సోమవారం మాజీ ఆర్ ఇ సి ఎస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి పైల జగన్నాధ రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ప్రతి అర్జీదారుని ఇ-కెవైసి చేయించాలి



**విజయనగరం:** జిల్లాలో వివిధ వర్గాల ప్రజల నుంచి జగనన్నకు చెబుదాంలో వచ్చిన వినతులను అర్జీదారులకు సంతృప్తి కలిగించే రీతిలో ఏవిధంగా పరిష్కరిస్తున్నారనే అంశంపై అన్ని ప్రభుత్వ శాఖలు నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ శాఖ తమకు అందిన అర్జీల్లో సంతృప్తికరంగా పరిష్కరించిన వినతుల సమాచారంతో ఈ నివేదికలు వారంతంలోగా ఇవ్వాలని చెప్పారు. దీనితోపాటు ఆయా మండలాల్లో సంతృప్తికర వినతుల పరిష్కారంపై మండలాల ప్రత్యేక అధికారులు కూడా తమ మండలాలపై నివేదికలు అందించాలన్నారు. వినతుల పరిష్కారం సందర్భంగా అర్జీదారునితో ఇ-కెవైసి చేయించాలని స్పష్టంచేశారు. జగనన్నకు చెబుదాం వినతుల పరిష్కారంపై కలెక్టర్ సోమవారం జిల్లా అధికారులతో సమీక్షించారు. జగనన్నకు చెబుదాంలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత, డిప్యూటీ కలెక్టర్లు సూర్యనారాయణ, పద్మలత, సుదర్శన దొర తదితరులు వినతులు స్వీకరించి వాటి పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు వాటిని పంపించారు.

అన్ని ప్రభుత్వ శాఖలకు 238 వినతులు అందాయి. రెవిన్యూ అంశాలపై 169, గ్రామ, వార్డు సచివాలయాల విభాగానికి 20, డి.ఆర్.డి.ఎ.కు 14, గృహనిర్మాణానికి 12, మునిసిపల్ శాఖకు 12, వైద్య ఆరోగ్యశాఖకు 05, పంచాయతీరాజ్ శాఖకు 04, విద్యుత్ అంశాలపై 02 వినతులు అందాయి.

# దొండపూడిలో 'బాబుతో నేను'



రావికమతం, (విశాఖ సమాచారమ్): నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు బాబుతో నేను అనే కార్యక్రమం లో భాగంగా ఈరోజ మండలంలోని దొండపూడి గ్రామంలో రిలే నిరాహార దీక్షలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కడిగిన ముత్యాల కోర్టుల నుంచి బయటకు వస్తారని, ఆయన పేరున చేసిన ఆరోపణలో నిజం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పరిశీలకులు మూర్తి యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రాజాన కొండ నాయుడు, కర్రి అర్జున, సర్పంచ్ గెంజి మోది నాయుడు, రేషన్ డీలర్ కోట గోవింద, శ్రీరామమూర్తి, మడగల పాల్గుణ, ఉప్పులూరి నాగేశ్వర రావు జనసేన నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'ఆడుదాం - ఆంధ్ర' శాంపిల్ కిట్లను పరిశీలించిన కలెక్టర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వచ్చే నెలలో నిర్వహించబోతున్న 'ఆడుదాం - ఆంధ్ర' కార్యక్రమం నేపథ్యంలో జిల్లాకు అందిన క్రీడలకు చెందిన స్పోర్ట్స్ కిట్ల శాంపిల్‌ను కలెక్టర్ డా॥ ఏ మల్లికార్జున విశాఖపట్నం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో సోమవారం పరిశీలించి సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని అన్నారు. సెట్విస్ సిఈఓ ఎస్ వెంకటేశ్వర్లు వివరిస్తూ జిల్లాలోని అన్ని సచివాల యాలకు ఈ కిట్లు పంపబడుతాయని తెలిపారు. ఆడుదాం - ఆంధ్ర క్రీడల రాష్ట్ర స్థాయి పోటీలు విశాఖపట్నంలో నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్డిఓ జూన్ గ్యాలియెట్ తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే ఉపాధ్యాయులకు జీతాలు విడుదల చేయాలి: ఏపీటీఎఫ్

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): పదవ తేదీ వరకు ఉపాధ్యాయులకు జీతాలు విడుదల చేయకపోవడం సరైన విధానం కాదని, రకరకాల పద్ధతుల్లో ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేస్తున్న వాళ్లకి ఒకటవ తేదీకి జీతం ఇవ్వడం తెలియదా? అని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ ప్రధాన కార్యదర్శి బి సుభాష్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మొన్నటి వరకు రీఅపోర్షన్ బదిలీలు ప్రమోషన్ పొందిన వారికి మూడు నెలలుగా జీతాలు వేయకపోవడం చర్చినాయ అంశం అయిందని, ఇప్పుడు సెప్టెంబర్ నెల జీతాలు అక్టోబర్ 10 వ తేదీ కూడా లేకపోవడం పై ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు మండిపడుతున్నారని, అనేకమంది ఉపాధ్యాయులకు బ్యాంకు లో లోన్లు సమయం మించిపోయి, ఫైన్ లు కట్టవలసి వస్తుందని, ఇంటి ఖర్చులు, పిల్లల చదువులు ఆరోగ్యానికి సంబంధించిన మందులు ఎలా అని ఉపాధ్యాయులు వాపోతున్నారని ప్రకటనలో తెలియజేశారు. పెన్షనర్లకు కూడా పూర్తిగా పెన్షన్లు ఇంకా జమ కాలేదని, ప్రతి నెల ఒకటో తేదీకి జీతం, పెన్షన్ ఇవ్వకుండా ఉండటం అలవాటుగా మారిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పద్ధతులను విడనాడి ఉపాధ్యాయులకు ఒకటో తేదీకి జీతాలు జమ చేయాలని కోరారు.

# కాకినాడలో మేరీ మిట్టీ - మేరా దేశ్



కాకినాడ, (విశాఖ సమాచారమ్): విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించి, మన దేశ స్వాతంత్ర్య సమర యోధుల గొప్పదనాన్ని, వారి త్యాగాలను తెలుసు కోవడానికి మేరీ మిట్టీ- మేరా దేశ్ కార్యక్రమం దోహదం చేస్తుందని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అన్నారు.

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మేరీ మిట్టీ- మేరా దేశ్ కార్యక్రమాన్ని సెప్టెంబరు 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు కాకినాడ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నిర్వహించి, 21 మండలాల నుండి మట్టిని సేకరించడం జరుగింది. సోమవారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ లో 21 మండలాల నుండి సేకరించిన ఈ మట్టిని పవిత్ర కలశంలో నింపి జిల్లా విద్యాధికారి, సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త, జోన్-2 రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.నాగమణి, ఎన్.సీ.సీ విద్యార్థుల చేతుల మీదుగా జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల నుంచి సేకరించిన పవిత్రమైన మట్టిని రాష్ట్ర స్థాయికి పంపిస్తామని, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సేకరించిన మట్టిని కలశంలో నింపి రాష్ట్ర మంత్రి ఢిల్లీకి తీసుకెళతారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అకడమిక్ మోనటరింగ్ అధికారి ఎమ్.వి.రామారెడ్డి, ఎన్.సీ.సీ విద్యార్థులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత నాడు - నేడు పనులు వేగంగా పూర్తి చేయండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): రెండవ విడతలో మంజూరు చేసిన మన బడి నాడు నేడు పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు సకాలంలో ఆన్లైన్లో నమోదు చేయాలని స్పష్టం చేసారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖాధికారులు, సహాయ గిరిజన సంక్షేమాధికారులతో సోమవారం మనబడి నాడు నేడు రెండవ విడత పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రంపచోడవరం ,చింతూరు డివిజన్ల పరిధిలోని అధికారులతో వర్చువల్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా అందుబాటులో ఉన్న నిధులపై ఎంఇలను అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు పనులకు నిధుల కొరత లేదని జాప్యం చేయకుండా పనులు చేయాలన్నారు. ఎలక్ట్రికల్ వైరింగ్ పనులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, పాఠశాలలకు తాగునీటి, ఇతర మౌలిక సదుపాయాల పనులు నిర్దిష్టమైన సమయాలనికి పూర్తి చేయాలని చెప్పారు. అంగన్వాడీల భవన నిర్మాణాలకు నిధులు కేటాయించిన ఉత్తర్వుల మేరకు నిధులు బదలాయించాలని చెప్పారు. బ్యాంకుఖాతాలలో ఉన్న నిధులపై ఆరా తీసారు. 10,11 తేదీలలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మన బడి నాడు పనులను పర్యవేక్షించి పనుల పురోగతిపై ఎంఇఓలకు నివేధించాలని సూచించారు. వచ్చే సోమవారం సమీక్షిస్తానన్నారు.

**డ్రాపౌట్ల విద్యార్థుల సమాచారం ఇవ్వకపోతే చర్యలు**

పాఠశాలల వారీగా డ్రాపౌట్ల విద్యార్థులన వివరాలు ఇవ్వని విద్యాశాఖాధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవనాలు లేని పాఠశాలలు, కొత్త పాఠశాలలు ఎన్ని అవసరం ఉందో పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. చైల్డ్ ఇన్ఫో వెబ్ సైట్లో ఉన్న విద్యార్థుల వివరాలకు, వాస్తవానికి ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, వ్యత్యాసాలు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు విధిగా ఎఫ్ఆర్ఎస్ వేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి బి. గౌరీ శంకర రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇడి. వి.ఆర్.ఎం.రాజు, సమగ్ర శిక్ష ఎపి ఓఎస్.ఎల్.ఎన్ పాత్రుడు, మండల విద్యా శాఖాధికారులు, సహాయ గిరిజన సంక్షేమాధికారులు, మండల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపఎంపీ, బీపఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

Compli

# 'జగనన్న సురక్ష' క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున పేర్కొన్నారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో భాగంగా జీవీఎంసీ 28 వ వార్డు , భానోజీ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల వద్ద సోమవారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున ప్రజా ప్రతినిధులు , అధికారులతో కలిసి ప్రారంభించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఉచిత ఆరోగ్య సేవలు అందించాలన్న ఉద్దేశంతోనే ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్ష నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఏఎన్ ఎం, ఆశాలు, గృహ సారథులు, వాలంటీర్లు , వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ప్రజల యొక్క ఆరోగ్య స్థితి గతులను తెలుసుకొని , పరీక్షలు చేసి టోకెన్లు జారీ చేయడం జరుగుతుందన్నారు. క్యాంపు సమయంలో స్పెషలిస్ట్ వైద్యుల సమక్షంలో పరీక్షలు చేసి మందులు అందిస్తున్నామని తెలిపారు. వారికి అవసరమైతే రిఫెరల్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ లో అనుసంధానం చేసి సిబ్బంది ద్వారా ఫాలో అప్ చేస్తారని అన్నారు. విశాఖలో 200కు పైగా క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజలకు ఎలాంటి అసౌకర్యమూ కలుగకుండా వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ కి సూచించారు. శిబిరంలో రోగులకు నిర్వహిస్తున్న పరీక్ష గదులను తనిఖీ చేస్తూ సంబంధిత మెడికల్ అధికారులు, సిబ్బందికి సూచనలు జారీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టడం జరిగిందని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మెరుగైన వైద్య సేవలు పొందాలన్నారు. పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు వైద్య సేవల కోసం తరలి వచ్చారు.

ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ పి.జగదీశ్వరరావు, జోనల్ కమిషనర్ పి.శివప్రసాద్, కార్పొరేటర్ అప్పల కొండ, వైద్య శాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముఖ్యమైన ట్రైన్లు అనకాపల్లిలో ఆగేలా ఎంపి, ఎమ్మెల్యేలు చర్యలు చేపట్టాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగానే తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విల్లూరి పైడారావు విమర్శించారు.

అధికార పార్టీ నాయకులు సన్మానాలు సత్కారాలు పై చూపుతున్న శ్రద్ధ జిల్లా అభివృద్ధిపై ఏమాత్రం చూపడం లేదని ఆయన విమర్శించారు.

జిల్లా సమస్యలను నాయకులు గాలికి వదిలేసారు అన్నారు. రైల్వే విషయంలో అనకాపల్లి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనకాపల్లిలో ప్రజలు రైలు ఎక్కాలంటే విశాఖపట్నం వెళ్లి ఎక్కేపరిస్థితి నెలకొంది అన్నారు. బెల్లం వ్యాపారంలో ప్రముఖ వ్యాపార కేంద్రమైన అనకాపల్లిలో నిలుపుదల కానందున అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ముఖ్యమైన ట్రైన్లు అనకాపల్లి స్టేషన్లో ఆగే విధముగాప్రయత్నం చేయవలసిన అవసరం అధికార పార్టీ నాయకులు పై ఉంది కానీ దాన్ని పట్టించుకునే నాధుడే లేడనీ, అనకాపల్లి పట్టణం రైల్వే స్టేషన్ మీదగా వెళ్లే ట్రైన్లు 18519 విశాఖ ఎల్టిటి ఎక్స్‌ప్రెస్, 12841 కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, 12703 పలకనామ ఎక్స్‌ప్రెస్, 12845 బిబిఎస్ ఎస్ఎం విబి ఎక్స్ప్రెస్, 18047 అమరావతి ఎక్స్ప్రెస్, 22855 ఎస్ఆర్‌సిటి డిటివై ఎక్స్‌ప్రెస్, 20833 వందే భారత్ ఎక్స్‌ప్రెస్, 18567 వివిఎస్‌కెపి ఎల్ఎన్ ఎక్స్‌ప్రెస్, 20803 వివిఎస్‌కెపిఐఎంబి ఎక్స్‌ప్రెస్, 12803 స్వర్ణజయంతి ఎక్స్‌ప్రెస్‌లలో ఏవి కూడా అనకాపల్లి రైల్వేస్టేషన్లో ఆగడం లేదు. అనకాపల్లి జిల్లా పట్టణ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ రైళ్ళు అన్నీ అనకాపల్లి స్టేషన్లో ఆగే విధంగా ఎంపీ, మంత్రి కృషిచేసి జిల్లా ప్రజలకు న్యాయం చేయాలని పైడారావ్ ఒక ప్రకటనలో కోరారు.

# భౌతిక శాస్త్ర విభాగంలో జాతీయ సదస్సు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగంలో నవంబరు 2-4 వ తేదీ వరకు ద్రవ స్ఫటికాలపై నిర్వహించే మూడు రోజుల జాతీయ సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో విడుదల చేసారు. ఈ సదస్సుకు శాస్త్రవేత్తలు, పరిశోధకులు 250 మందికిపైగా హాజరై తమ పరిశోధన పత్రాలను సమర్పిస్తారన్నారు. విదేశాల నుంచి పలువురు శాస్త్రవేత్తలు తమ పరిశోధన పత్రాలను సర్పిస్తున్నారు. కార్యక్రమానికి డిఎస్‌టి సహకారం అందిస్తోంది. కార్యక్రమంలో సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య కె.బసవయ్య, కన్వీనర్ డాక్టర్ రామకృష్ణ నాంచార రావు, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎస్.శ్రీనివాస రావు, ఆచార్య ఎన్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ మహమ్మారికి కళ్లెం వెయ్యొచ్చు




కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): నలభై సంవత్సరాలు దాటిన వారందరూ క్రమం తప్పకుండా ముందస్తు క్యాన్సర్ పరీక్షలు చేయించుకుంటే ఆ మహమ్మారికి సమర్థవంతంగా కళ్లెం వెయ్యొచ్చని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. నగరంలోని హెచ్సిజి క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఎంజీఎం పార్కు నుంచి తెన్నేటి పార్కు వరకు గల 10 కిలో మీటర్ల రహదారిలో ఫైండ్ టుడే, ఫైట్ టుడే, విన్ టుమారో అనే నినాదంతో బైక్ థాన్ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఆధునిక కాలంలో పలు కారణాల వల్ల మహిళల్లో రొమ్ము క్యాన్సర్ కేసులు భారీగా పెరుగుతుండటం పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అయితే వీటిని ముందస్తు పరీక్షల ద్వారా ప్రారంభ దశలోనే గుర్తిస్తే, ఆధునిక వైద్యం ద్వారా అత్యంత సమర్థవంతంగా నిరోధించి పూర్తి ఆరోగ్యంగా జీవించగలగడం పూర్తిగా సాధ్యమేనన్నారు. క్యాన్సర్ ఒకటి, రెండు దశల్లో గుర్తిస్తే దానిపై పూర్తి విజయం సాధించ వచ్చన్నారు. ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిత్య కౌర మాట్లాడుతూ మహిళల్లో పెరుగుతున్న రొమ్ము క్యాన్సర్ కేసుల తీవ్రతను దృష్టిలో వుంచుకుని ఈ నెల 31వ తేదీ వరకు మహిళలకు ఉచిత మమ్మొగ్రఫీ పరీక్షలతో పాటుగా, మహిళా అంకాలజిస్ట్‌తో ఉచిత కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకుని తమ ఆరోగ్యాలను సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బిజినెస్ హెడ్ ప్రతీక్ జైన్, సీనియర్ కన్సల్టెంట్ ఇన్ న్యూక్లియర్ మెడిసిన్ డాక్టర్ వీవీఎస్. ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక స్పృహ కలిగిన చిత్రం మార్టిన్ లూథర్ కింగ్

## దర్శకురాలు పూజా కొల్లూరు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ హీరో సంపూర్ణేష్ బాబు ప్రధాన పాత్రధారిగా శరణ్య ప్రదీప్, నరేష్, వెంకటేష్ మహా ప్రధాన పాత్రధారులుగా ప్రతిష్టాత్మకంగా నిర్మించిన చిత్రం మార్టిన్ లూథర్ కింగ్. ఈ చిత్రం ఈనెల 27వ తారీఖున రిలీజ్ అవుతున్న సందర్భంగా చిత్ర యూనిట్ విశాఖపట్నం విచ్చేసింది. యూనిట్ సభ్యులకు మరియు నగర ప్రజలకు, నగర ప్రముఖులకు ప్రివ్యూషో వేసి చూపించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని. కేర్ ఆఫ్ కంచరపాలెం ఫేమ్ ప్రముఖ దర్శకులు మరియు నటులు అయిన వెంకటేష్ మహా మాట్లాడుతూ మానవీయత దృక్పథంతో అంచలంచెలుగా సన్నివేశాలు జోడించి చిత్రీకరించామని, ఈ చిత్రంలో తాను ప్రతిష్టాత్మకమైన పాత్ర పోషించానని తెలియజేశారు. ఈ చిత్ర దర్శకురాలైన పూజ కొల్లూరి మాట్లాడుతూ దర్శకురాలిని అవ్వాలనే తపనతో అమెరికాలో నాలుగు సంవత్సరాలు డైరెక్షన్ కోర్సులో శిక్షణ పొందానని, మహా సహాయ సహకారాలతో ఈ చిత్రం నిర్మించానని, ఈ చిత్రానికి ప్రేక్షకులు ఆదరణ లభించాలని సభాముఖంగా ఆమె కోరుకున్నారు. ఈ చిత్రానికి ఎడిటింగ్ బాధ్యతలు కూడా తానే నిర్వహించానని తెలియజేశారు. హీరో సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ మిగతా చిత్రాలలా కాకుండా తనకి ఈ చిత్రంలో డిఫరెంట్ క్యారెక్టర్ ఇచ్చినందుకు దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. హృదయ కాలేయం, కొబ్బరి మట్ట తదితర చిత్రాలతో ప్రజలకు చేరువైన సంపూర్ణేష్ బాబు మాట్లాడుతున్నప్పుడు జనం జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో ఫిలిమ్స్ సొసైటీ అధ్యక్షులు నడవరు ప్రకాష్, ఫిలిం వీఆర్వో అండ్ సినిమా నటులు బాబుదేవ్, ఫిలిం పిఆర్ఓ సురేష్, సంస్కృతిక కార్యక్రమాల అధ్యక్షులు బాదంగిరి సాయి, ఈ చిత్రంలో నటించిన వైజాగ్‌కి సంబంధించిన నటీనటులు కేరాఫ్ కంచరపాలెం ఫేమ్ మహా తదితరులు పాల్గొన్నారు.


Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052



శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు





శ్రీ కాశీ విశ్వేశ్వర ప్రత్యేక యాత్ర స్పెషల్

12 రోజులు 22 క్షేత్రములు

తేది : 20-01-2024 శనివారం రాత్రి గం॥ 10-30 ని॥లకు రవీంద్రనగర్ బస్టాప్ వద్ద నుండి బస్సు బయలుదేరును

1. అరసవిల్లి
2. శ్రీకూర్మం
3. శ్రీముఖలింగం
4. పూరి
5. కోణార్క్
6. సాక్షి గోపాలం
7. భువనేశ్వర్ లింగరాజా టెంపుల్
8. కటక్ ఛండీమాత గుడి
9. కోల్‌కత్తా సిటీ
10. గయ
11. బుద్ధగయ
12. కాశీ
13. వ్యాసకాశీ
14. కాలభైరవ గుడి
15. బిర్లా మందిర్
16. దుర్గాలమ్మ గుడి
17. గవ్వాలమ్మ గుడి
18. సంకట విమోచన హనుమాన్ గుడి
19. తులసి మానస్ మందిర్
20. శ్రీదేవి మందిర్
21. అయోధ్య
22. ప్రయాగ & త్రివేణి సంగమం

2x2 పుష్‌బ్యాక్ బస్సు టిక్కెట్ వెల ఒక్కరికి : రూ॥ 9,500/-

స్లీపర్ బస్సు టిక్కెట్ వెల ఒక్కరికి : రూ॥ 13,500/-

(ఉదయం : టీ, అంబలి, మధ్యాహ్నం : భోజనం, రాత్రి : టిఫిన్ తో కలిపి)



యాత్రకు వచ్చువారు మీ యొక్క సీటు ముందుగా రిజర్వు చేసుకోవలెను.

ఇట్లు
ఆర్గనైజర్ : పంతుల వెంకటరమణ శాస్త్రి
శ్రీ షిర్డిసాయి మందిరం, ఆదర్శనగర్.
సెల్ : 9347832461, 9390141147



గమనిక : తీర్థయాత్రలకు వచ్చువారు అడ్వాన్స్ చెల్లించి సీటు రిజర్వ్ చేసుకొనవలెను మరియు రిజర్వ్ అయిన తర్వాత అడ్వాన్స్ తిరిగి ఇవ్వబడదు. యాత్రలు చేయునపుడు యాజమాన్యం చెప్పినట్లు నడవలెను విలువైన వస్తువులు తేరాదు. మీ ఆరోగ్య రీత్యా మందులు మీ వెంట తీసుకొని రావలెను. భోజనమునకు పళ్ళెము, గ్లాసు తీసుకొని రావలెను. మీ సామాన్లు మీరే భద్రపరచుకోవలెను. దేవాలయం దర్శన ఖర్చులు, ప్రవేటు వాహనము, రూములు ఖర్చులు యాత్రికులే భరించవలెను.

బి. సత్యనారాయణ. S/o. గొరపట్టపు బాజ్జ Gold Appraiser సెల్ : 98499 22907

బాజ్జీ జ్యూయలరి వర్క్స్

బంగారం, వెండి కె.డి.ఎమ్. నగలు ఆర్డర్‌పై తయారు చేయబడును.
డోర్ నెం. 4-5, సుందర్‌నగర్, పాతపైరీపారం, విశాఖపట్నం-40
సిల్వర్ ఆర్నమెంట్స్ & లక్ష్మీ స్టోన్స్


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676